తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
గురువారం,02.05.2024 పేజీలు : 08
Follow :

# బ్యాలెట్ పేపర్ ముద్రణ త్వరితగతిన పూర్తి చేయాలి



పార్లమెంటు రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్

**పెద్దపల్లి,మే 01(జనంసాక్షి) :** సకాలంలో పోస్టల్ బ్యాలెట్ పత్రాల ముద్రణ ప్రక్రియను పూర్తి చేయాలని పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ అన్నారు.మంగళవారం పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ పోస్టల్ బ్యాలెట్ పత్రాలు ముద్రిస్తున్న ప్రింటింగ్ ప్రెస్ ను సందర్శించి, పోస్టల్ బ్యాలెట్ పత్రాల ముద్రణను పరిశీలించారు.ఈ సందర్భంగా పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, పెద్దపల్లి పార్లమెంటు స్థానానికి జరుగుతున్న ఎన్నికలలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది, హెూం ఓటింగ్ వినియోగించుకుంటున్న ఓటర్లు, ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రం వద్ద ఓటు హక్కు వినియోగించుకోనున్న అత్యవసర సేవల సిబ్బంది కోసం అవసరమైన మేర పోస్టల్ బ్యాలెట్ పత్రాలను ముద్రించి వెంటనే అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా సహాయ రిటర్నింగ్ అధికారులకు అందజేయడం జరుగు తుందని అన్నారు.పోస్టల్ బ్యాలెట్ పత్రాల ముద్రణ ప్రక్రియ ఎన్నికల కమీషన్ నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం పకడ్బందీగా జరుగుతుందని, ఎన్నికల నియమావళి ప్రకారం నిబంధనలు పాటిస్తూ అక్షరమాల ప్రకారం బ్యాలెట్ పత్రంలో అభ్యర్థుల క్రమ సంఖ్య నిర్ణయించామని అన్నారు.ఈ పర్యటనలో రిటర్నింగ్ అధికారి వెంట తహసిల్దార్ కుమార స్వామి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

**కోటి 29 లక్షలకు పైగా నగదు జప్తు, కోటి 25 లక్షలకు పైగా విడుదల**

పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో నిర్వహించిన తనిఖీలలో ఇప్పటి వరకు కోటి 29 లక్షల 71 వేల 362 రూపాయలను జప్తు చేసి, వీటిలో కోటి 25 లక్షల 63 వేల 682 రూపాయలను విడుదల చేసినట్లు పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.రామగుండం అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 21 లక్షల 28 వేల 470 రూపాయలు సీజ్ చేయగా ఆధారాలను పరిశీలించి 17 లక్షల 20 వేల 790 రూపాయలను విడుదల చేశామని, మంథని అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 6 లక్షల 81 వేల 830 రూపాయలు పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 10 లక్షల 5 వేల 500 రూపాయలు , ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 26 లక్షల 76 వేల 710 రూపాయలు నగదు సీజ్ చేయగా, ఆధారాలను పరిశీలించి పూర్తి స్థాయిలో సీజ్ చేసిన సొమ్ము విడుదల చేశామని అన్నారు.చెన్నూరు అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 5 లక్షల 49 వేల 200 రూపాయలు, బెల్లంపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 45 లక్షల 56 వేల 722 , మంచిర్యాల అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 13 లక్షల 72

మిగతా 2లో..

## మేడే వేడుకలు



రామగుండం ఎన్టీపీసీలో, మే-డే వేడుకలను ఎన్టీపీసీ-టీఎస్ ఆర్ఈడీ కేదార్ రంజన్ పాండు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ఎన్టీపీసీ ఉన్నతాధికారులు అలోక్ కుమార్ త్రిపాఠి, ఎంబీసీ సభ్యుడు బాబర్సలీంపాషా, యూనియన్, సంఘాల ప్రతినిధులు, ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.
- గోదావరిఖని (జనంసాక్షి)

# ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం

నిజామాబాద్ కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంత

**నిజామాబాద్ బ్యూరో, (జనంసాక్షి):**ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా సజావుగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లను చేపడుతున్నామని నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంత తెలిపారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ) వికాస్ రాజ్ బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయా జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల రిటర్నింగ్ అధికారులతో పార్లమెంటు ఎన్నికల పోలింగ్, కౌంటింగ్, ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ, ఎపిక్ కార్డుల పంపిణీ, పోలింగ్ కేంద్రాలలో సదుపాయాల కల్పన, పోస్టల్ బ్యాలెట్ కోసం చేపట్టిన చర్యలు, ఓట్ ఫ్రమ్ హెూమ్, పోలింగ్ సిబ్బందికి శిక్షణ, ఈవీఎం ల ర్యాండమైజేషన్, వాటిని నియోజకవర్గ కేంద్రాలకు తరలింపు, సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ స్టేషన్ల వద్ద చేపడుతున్న భద్రతా చర్యలు, ఓట్ల లెక్కింపు కేంద్రాలతో పాటు, డిస్ట్రిబ్యూషన్, రిసీవింగ్ సెంటర్ల వద్ద చేసిన ఏర్పాట్లు, సువిధ ద్వారా అనుమతుల జారీ, సీ-



విజిల్ లో వచ్చిన ఫిర్యాదుల పరిష్కారం, పోటీలో ఉన్న అభ్యర్థులకు ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాల వివరాలను అందజేయడం తదితర అంశాలపై ఒక్కో జిల్లా వారీగా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా నిజామాబాద్ పార్లమెంటు సెగ్మెంట్ పరిధిలో ఎన్నికల సన్నద్ధత గురించి కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సీ.ఈ.ఓ దృష్టికి తెచ్చారు. 29 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారని, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల

మిగతా 2లో..



# అక్రమ నిర్మాణాన్ని పరిశీలిస్తాం

'జనంసాక్షి' వాటర్ వరల్డ్ కథనానికి స్పందించిన ఉన్నతాధికారులు

**ఆర్మూర్(జనంసాక్షి):**అనుమతి నిల్..నిర్మాణం ఫుల్ అనే వార్త కథనానికి గ్రామపంచాయతీ ఉన్నత శాఖ అధికారులు స్పందించారు.జక్రన్ పల్లి మండలం బ్రాహ్మణపల్లి శివారులో నేషనల్ హైవే పక్కన ఎలాంటి అనుమతులు లేకుండా మూడు ఎకరాల విస్తీర్ణంలో వాటర్ వరల్డ్ అక్రమ నిర్మాణాన్ని పరిశీలిస్తానని డిఎల్పిఓ శివకృష్ణ బుధవారం తెలిపారు.డిటిసిపి అనుమతులు రాకుండానే భారీ స్థాయిలో అక్రమ నిర్మాణం పై పంచాయతీ కార్యదర్శి కి పలుమార్లు ఫిర్యాదులు అందిన పట్టించుకోకపోవడం తన పనితనానికి నిదర్శనంగా నిలుస్తోంది.అక్రమ నిర్మాణాన్ని చేపట్టి ప్రారంభించిన నిర్వాహకుడు,కస్టమర్ల నుండి

మిగతా 2లో..

# శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

వేములవాడ డీఎస్పీ నాగేంద్ర చారి

వేములవాడ మే 1 (జనం సాక్షి)జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ సౌజన్యంతో నిర్వహిస్తున్న ఉచిత వేసవి శిక్షణ క్రీడా శిబిరాలను వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ కళాశాల మైదానంలో డి.ఎస్.పి నాగేంద్ర చారి బుధవారం లాంచనంగా ప్రారంభించారు. నెల రోజులపాటు నిర్వహించే శిక్షణ శిబిరాలను విద్యార్థిని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా




ఆయన సూచించారు. ఈ సమావేశంలో వేములవాడ టౌన్ సిఐ వీరప్రసాద్, రూరల్ సీఐ శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 1 (జనం సాక్షి)**

సైబర్ నేరాలపై అవగాహన సదస్సు కామారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న శ్రీ ఆర్యభట్ట జూనియర్ కళాశాలలో బుధవారం సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.మరియు ఇందులో భాగంగా సైబర్ సెల్ ఇంచార్జ్ డి.ఎస్.పి టి.ఎస్ శ్రావణ్ కుమార్ సైబర్ నేరాల పట్ల భాదితులు టోల్ ఫ్రీ నెంబర్ 1930 అనే నెంబర్ కి ఫిర్యాదులు చేసుకోవచ్చని తెలిపారు. సైబర్ నేరగాళ్లు చేసే మోసపూరిత ఫోన్ కాల్స్, హ్వాటల్ సైబర్ ఫ్రాడ్ కాల్స్, ఇన్వెస్ట్మెంట్, ఫ్రాడ్ అండ్ సోషల్ మీడియా అడ్వర్టైజ్మెంట్ నమ్మవద్దని, లోన్ అప్లికేషన్



ఎవరు కూడా డౌన్లోడ్ చేసుకోవద్దని, గుర్తు తెలియని వ్యక్తులు ఎవరు కూడా డబ్బులు గానీ, బహుమతులుగాని, ఉద్యోగాలు గాని ఇవ్వరనే విషయాన్ని అర్థం చేసుకొని జిల్లా ప్రజలు ఇలాంటి మోసాలకు గురికాకుండా జాగ్రత్త వహించాలని కోరారు.ఈ కార్యక్రమానికి, సైబర్ క్రైమ్ డిఎస్పి, అండ్ శ్రీ ఆర్యభట్ట జూనియర్ కళాశాల లెక్చరర్స్ అండ్ కళాశాల విధ్యార్థులు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# జిల్లావ్యాప్తంగా పోలీస్ యాక్ట్

ఎస్పీ సింధు శర్మ

కామారెడ్డి జిల్లా ప్రతినిధి (జనంసాక్షి): జిల్లా వ్యాప్తంగా ఉండి పోలీసు యాక్ట్ 30 అమలు చేస్తున్నట్లు జిల్లా ఎస్.పి. సిహెచ్. సింధు శర్మ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కామారెడ్డి జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో



వుంచుకొని మే 1 నుండి 07 వరకు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని ఎస్.పి.తెలిపారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా జిల్లా ప్రజలు ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని తెలిపినారు. అలాగే ప్రజా ధనాన్ని నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్.పి.హెచ్చరించారు.జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు తమకు ఈ విషయంలో సహకరించాలని తెలిపారు.



## మెరిసిన విద్యాకుసుమాలు

**రాష్ట్రస్థాయిలో రాణించిన అగ్రహారం డిగ్రీ కళాశాల కామర్స్ విద్యార్థులు**

**వేములవాడ గ్రామీణం, మే 1 (జనంసాక్షి)**

కళాశాల విద్యాశాఖ ఇటీవల రాష్ట్రస్థాయిలో నిర్వహించిన జిజ్ఞాస స్టూడెంట్ స్టడీ ప్రాజెక్టుల పోటీలలో అగ్రహారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల కామర్స్ విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి ద్వితీయ బహుమతిని సాధించారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వడ్లూరి శ్రీనివాస్ తెలిపారు. బుధవారం హైదరాబాదులోని సోమాజిగూడ లోని సంస్కృతి రాజ్ భవన్ కమ్యూనిటీ హాల్లో ఏర్పాటు చేసిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి బుర్ర వెంకటేశం చేతుల మీదుగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వడ్లూరి శ్రీనివాస్ ప్రాజెక్ట్ పర్యవేక్షకులు కామర్స్ సహాయ ఆచార్యులు డాక్టర్ ఎం మల్లారెడ్డి విద్యార్థులు వి సుష్మ లహరిక రాజేష్ యశ్వంత్ అనిరుద్దులు రూ. 21 వేల నగదు బహుమతి ప్రశంస పత్రాలను స్వీకరించారు.

## కాంగ్రెస్, బిఆర్ఎస్‌లు మంథనికి చేసిన అభివృద్ధి శూన్యం..!



మంథని, (జనంసాక్షి) : కాంగ్రెస్, బి ఆర్ ఎస్ పార్టీలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని, దేశం అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలంటే బిజెపికి ఓటు వేసి గెలిపించాలని బిజెపి పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు చంద్రుపట్ల సునీల్ రెడ్డి కోరారు. మంథని నియోజకవర్గ బీజేపీ పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిలుగా పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి, కాటారం పి ఏ సి ఎస్ చైర్మన్ చల్ల నారాయణ రెడ్డి హాజరై, కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో వారు మాట్లాడుతూ... పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ బీజేపీ పార్టీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ ని మంథని నియోజకవర్గం నుండి భారీ మెజారిటీ ఇచ్చి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని మండలాల అధ్యక్షులు, ఇంచార్జిలు, సీనియర్ రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## మేడే ఉత్సవాలు

మంథని, (జనంసాక్షి) : భవన నిర్మాణ కార్మికుల సమైక్య సంఘం ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు ఘనంగా జరిగాయి. బుధవారం మంథని పట్టణం భవన నిర్మాణ కార్మికుల సంఘం కార్యాలయంలో మే డే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బి ఎన్ కే ఎస్ ఎస్ అధ్యక్షుడు రామ్ నారాయణ జెండా ఆవిష్కరించి కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ప్రచార కార్యదర్శి సుధాకర్ మాట్లాడుతూ.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి కార్మికులకు అందవలసిన సంక్షేమ పథకాలు అర్హులైన వారికి కచ్చితంగా అందేలా కృషి చేస్తామని తెలిపారు. అర్హులైన కార్మికులందరూ లేబర్ కార్డు పొందాలని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నామని పుల్లయ్య, చిప్ప బాబు, కనుకుట్ల బాబు, జూపాక సమ్మయ్య, గడ్డం శంకర్, గుండేటి సంపత్, ఆయింటి మల్లేష్, జక్కుల ధర్మేందర్, పరిషవేని రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ప్రజాపాలనతో మార్పు మొదలైంది:శ్రీహరి రావు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి (జనంసాక్షి):కాంగ్రెస్ ప్రజా పాలనతో మార్పు మొదలైందని తెలంగాణ రైతు రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు పాకాల శ్రీహరి రావు అన్నారు. కామారెడ్డి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో పాకాల శ్రీహరి రావు,టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి పల్లె రామచందర్ గౌడ్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా పాకాల శ్రీహరి రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా పాలనతో మార్పు మొదలైందని. రైతుల కోసం రైతుకు పెట్టుబడి సాయం చేసామన్నారు. పదేళ్ల మోడీ పాలనలో వందేళ్ల విధ్వంసం జరిగిందని, మీరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పార్లమెంట్ కి ఆశీర్వదిస్తే కామారెడ్డి కి త్రాగు సాగు నీరు తెప్పిస్తానన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రాణహిత చేవెళ్ల పథకం నిలిపేసిందని,లేకుంటే కామారెడ్డి లో మూడు లక్షల ఎకరాలకు సాగునీళ్ళు వచ్చేవని,గత కాంగ్రెస్ హయాంలో రేషన్ కార్డులు, సరుకులు



ఇచ్చినట్లు ఇప్పుడు ఇస్తామని,బీబీ పాటిల్ కు 10 సంవత్సరాలు అధికారం ఇస్తే కామారెడ్డి నియోజకవర్గానికి కూడా రాలేదని ఎద్దేవా చేశారు. అన్ని వర్గాలకు కార్పొరేషన్ల ద్వారా ఉపాధి కోసం నిధులు మంజూరు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోనె శ్రీనివాస్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఐరేని సందీప్, కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి పట్టణ యువజన అధ్యక్షుడు గుడుగుల శ్రీనివాస్, పంపరి లక్ష్మణ్.బైరం కుమార్, మెదక్ నియోజకవర్గ సేవాదళ్ అధ్యక్షుడు ఎండి జహీరుద్దీన్, పిఎసిఎస్ సొసైటీ చైర్మన్ మామిడి సిద్ధరాములు,తదితరులు పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గం.

మల్లాపూర్ , మే01(జనం సాక్షి) మండపంలో ప్రజా పరిషత్ కార్యాలయంలో నూతన కార్యవ ర్గాన్ని గౌరవ అధ్యక్షులు, ఎం.భూమేశ్వర్ (సీఈఓ) మల్లాపూర్ వారి ఆధ్వర్యంలో మండల పంచాయతీ కార్యదర్శుల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు అధ్యక్షునిగా ఎం మురళి కుస్తాపూర్ కార్యదర్శి, ప్రధాన కార్యదర్శిగా ఇ. రంజిత్ కుమార్ వేంపల్లి కార్యదర్శి, కోశాధికారిగా యన్. నారాయణ రెడ్డి గుండంపల్లి కార్యదర్శి, ఉపాధ్యక్షుడిగా ఎం రమేష్ పాతదామ్ రాజ్ పల్లి కార్యదర్శి వీరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు భూమేశ్వర్ క ప్రకటనలో తెలిపారు కార్యక్రమంలో నరేష్, వినయ్, సౌజన్య, సంతోష్ కుమార్, సాయికుమార్, రవళి, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు

## రైతులకు మేలు చేసింది కేసీఆరే

ముస్తాబాద్ మే 1 ( జనం సాక్షి):రైతులు నార్లు పోసేటప్పుడు ఇవ్వాల్సిన రైతుబంధు వరి కోతల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుంది అన్నారు, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఎద్దండి నరసింహ రెడ్డి అన్నారు, ముస్తాబాద్ పట్టణంలో వివిధ కుల సంఘాలతో మాట్లాడుతూ మండలంలో ఉన్న పెయింటింగ్ పనులన్నీ పూర్తి చేసుకునే అవకాశం ఉంది ఇప్పుడు కరీంనగర్ పార్లమెంటు బిఆర్ఎస్ అభ్యర్థి బోయిన్పల్లి వినోద్ కుమార్ కారు గుర్తుకు ఓటేసి గెలిపించిన వెంటనే మండలానికి మెరిగిపోయిన పనులన్నీ మొదలు పెట్టుకోవాలని అన్నారు, ఈ కార్యక్రమంలో ఎండి సర్వర్ ,రాసమడుగు సంతోష్ రావు, రమేష్ రెడ్డి, శీలం స్వామి, తాళ్ల రాజు, మింగని మనోహర్, కుల సంఘాలతో మాట్లాడారు

## పన్ను వసూళ్లలో టాప్

**- జిల్లాలోనే ఆర్మూర్ మొదటి స్థానం.**

ఆర్మూర్(జనంసాక్షి):ఆర్మూర్ మున్సిపల్ పరిధిలో ఐదు శాతం పన్ను వసూళ్లలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోనే ఆర్మూర్ మొదటి స్థానంలో నిలిచిందంటూ ఆర్మూర్ మున్సిపల్ చైర్మన్ వన్నెల్ దేవి లావణ్య శ్రీనివాస్,మున్సిపల్ కమిషనర్ రాజు తెలిపారు. ప్రతి సంవత్సరం నెల రోజుల పాటు నిర్వహించే స్పెషల్ డ్రైవ్ లో భాగంగా 30 శాతం పన్ను వసూలను సాధించడం గొప్ప విషయమని వారన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆస్తి పన్ను మొత్తం ఒకేసారి చెల్లించిన వారికి పన్నులో ఐదు శాతం మినహాయింపులో ఐదు కోట్ల 64 లక్షల డిమాండ్ ఉండగా, ఒక కోటి 69 లక్షలు వసూలు చేయడం జరిగిందని వారన్నారు.మున్సిపల్ కార్యాలయంలోని బిల్ కలెక్టర్లు,వార్డ్ అధికారుల కృషివల్లే ఇంతటి పన్ను వసూలు సుసాధ్యం అయ్యిందని వారన్నారు. ముందెన్నడు కూడా ఇంత మొత్తంలో పన్ను వసూలు కాలేదని చెప్పారు.పన్ను వసూళ్లలో అందరి సహాయ సహకారాలు ఎప్పుడూ ఉండాలని కోరుతూ,మున్సిపల్ పరిధిలోని ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ట్రాక్టర్ బోల్తా - ఒకరి మృతి

ఎడపల్లి, (జనంసాక్షి) : ఎడపల్లి మండలం తానాకలాన్ గ్రామానికి చెందిన మట్టం నరసయ్య (45) అనే వ్యక్తి ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తా పడడంతో మరణించినట్లు ఎడపల్లి ఎస్సై వంశీకృష్ణ రెడ్డి తెలిపారు. మట్టం నర్సయ్య ఈరోజు ఉదయం 7 గంటలకు గ్రామ నివాసి అయిన సాయికుమార్ అను రైతుకు దున్నడానికి వెళ్లి తిరిగి వస్తుండగా చెరువు కట్ట మీద నుండి అజాగ్రత్తగా ట్రాక్టర్ ని తోలడంతో ప్రమాదవశాత్తు కట్ట మీద నుండి కింద బోల్తా పడడంతో అక్కడికక్కడే మృతిచెందినట్లు ఎస్సై వివరించారు భార్య విజయ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుగుతున్నట్లు ఎస్సై వంశీకృష్ణ రెడ్డి తెలిపారు.

## ఉచిత తైక్వాండో శిక్షణ

ఆర్మూర్(జనంసాక్షి):ఆర్మూర్ పట్టణంలో గ్రాండ్ మాస్టర్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.భోజన్న ఆధ్వర్యంలో తైక్వాండో మార్షల్ ఆర్ట్స్ ఉచిత వేసవి శిక్షణ తరగతులు బుధవారం ప్రారంభించినట్లు తెలిపారు. ఉదయం ప్రజ్ఞ జబటి పాఠశాలలో, సాయంత్రం కమల నెహ్రూ కాలనీలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలోఇద్దరు అనుభవజ్ఞ మాస్టర్లచే ఉచిత శిక్షణ ఇవ్వబడుతుందని తెలిపారు. ఇట్టి సదా అవకాశాన్ని చిన్నపిల్లలు విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## టెన్త్ టాపర్ ను సన్మానించిన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

**బోధన్, మే 1 ( జనంసాక్షి ) :**

సాలూర మండలం మందర్న గ్రామానికి బి. వైష్ణవి పదో తరగతి పరీక్షల్లో 10కి 10 జీపీఏ సాధించగా బుధవారం ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆమెను ఘనంగా సన్మానించారు. వైష్ణవి పట్టణంలోని విజయసాయి పాఠశాలలో పదవ తరగతి చదువుతుండగా నిన్న వెలువడిన పదో తరగతి ఫలితాలలో పదికి పది జీపీఏ సాధించింది. సాలూర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మందర్న రవి కూతురైన బుచ్చెల్వార్ వైష్ణవి ఉన్నత విద్యలో మరిన్ని విజయాలు సాధించాలని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కోరారు.



## ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం

అభ్యర్థులకు ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాల వివరాలను అందజేయడంతో పాటు ఎన్నికల సాధారణ పరిశీలకుల సమక్షంలో ఈ.సీ మార్గదర్శకాలకు అనుగుణంగా అభ్యర్థులందరికీ గుర్తులు కేటాయించామన్నారు. అదనపు కలెక్టర్ అంకిత్, నగరపాలక సంస్థ కమిషనర్ మకరంద్, జిల్లా పంచాయతీ అధికారి చక్రవర్తి తరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బ్యాలెట్ పేపర్ ముద్రణ పూర్తి చేయాలి

వేల 930 రూపాయలు సీజ్ చేయగా, ఆధారాలను పరిశీలించిన గ్రీవెన్స్ కమిటీ పూర్తి స్థాయిలో నగదును విడుదల చేయడం జరిగిందని అన్నారు.

## అక్రమ నిర్మాణాన్ని పరిశీలిస్తాం

డబ్బులు వసూలు చేస్తున్నపుడు,ఎలాంటి అనుమతి లేకుండా ప్రభుత్వ ఆదాయనికి గండి కొట్టడం ఎంత వరకు సమంజసం అనేది ప్రశ్న. మండల కిందిస్థాయి అధికారులతో కలిసి పూర్తిస్థాయిలో పరిశీలించి విచారణ చేపడతామని డిఎల్పిఓ వివరించారు.

## సంతాప సభలుగా బిఆర్ఎస్ నేతల ప్రెస్ మీట్లు..!



**రామగిరి, (జనంసాక్షి ) :** బిఆర్ఎస్ నేతల ప్రెస్ మీట్లు చూస్తుంటే హంతకులే సంతాప సభలు నిర్వహిస్తున్నట్లుగా ఉందని రామగిరి మండలం కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని బేగంపేట గ్రామంలో రాజకీయాలకతీతంగా హమాలీ సంఘం ఆధ్వర్యంలో మేడే వేడుకలు ప్రశాంతంగా జరుగుతుండగా స్థానిక మాజీ సర్పంచ్ (బిఆర్ఎస్) భర్త బుర్ర శంకర్ బిఆర్ఎస్ ఎన్నికల ప్రచార రథాన్ని పిలిపించి ఎన్నికల నియమావళికి విరుద్ధంగా మేడే వేడుకల్లో పాటలు పాడించి ఘర్షణకు కారణమయ్యారని కాంగ్రెస్ నాయకులు విమర్శించారు. పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు తోట చంద్రయ్య రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ ప్రచార కన్వీనర్ ముస్త్యాల శ్రీనివాస్ మంథని నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బర్ల శ్రీనివాస్ సెంటినరి కాలనీ టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు కాటం సత్యం నాయకులు బుచ్చన్న రాంనారాయణ బేగంపేట టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు కల్వల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## వాలీబాల్ ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరం



ముస్తాబాద్ (జనంసాక్షి):తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ వారి సౌజన్యంతో జిల్లా యువజన మరియు క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరం 2024 ముస్తాబాద్ మండల ఆవునూర్ ఉన్నత పాఠశాలలో వాలీబాల్ కోచింగ్ క్యాంప్ నిర్వహించడం జరుగుతుంది, ఈ క్యాంపు ప్రారంభమై ఈనెల 1 నుండి 31, వరకు నిర్వహించడం జరుగుతుంది బాల బాలికలు అందరూ ఈ క్యాంపును సద్వినియోగం చేసుకోగలరు. ఈ కార్యక్రమంలో కోచ్ తడుకల సురేష్, శంకర్, తెలిపారు .

## పరామర్శ

బోధన్(జనంసాక్షి): కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుద్దె రాజేశ్వర్ కుటుంబాన్ని బుధవారం బీఆర్ ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ పరామర్శించారు. ఎంపీపీ సావిత్రి, కుటుంబ సభ్యులను బాజిరెడ్డి గోవర్ధన్ పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన వెంట ఆయేషా ఫాతిమా, డిసిసిబి డైరెక్టర్ గిర్దవర్ గంగారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ వీజీ గౌడ్, జిల్లా పరిషత్ చైర్మన్ దాదన్న గారి విటల్ రావు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



## ఆర్థిక క్రమశిక్షణ, అక్షరాస్యతతోనే మహిళా సాధికారత

పెద్దపల్లి(జనంసాక్షి): గౌరెడ్డిపల్లి గ్రామంలోని ఉపాధి హామీ కూలీలకు ఆర్థిక క్రమశిక్షణ, మహిళా చట్టాలపై సిడిపిఓ కవిత, మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ దయా అరుణ మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ కవిత, మహిళా సాధికారత కోఆర్డినేటర్ దయా అరుణ మాట్లాడుతూ,లి మహిళా సాధికారిత, గ్రామాభివృద్ధి కొరకు ప్రతి ఒక్కరు తోడ్పడాలని సూచించారు. పంచాయతీ సెక్రటరీ ప్రకాష్, అంగన్వాడీ సూపర్వైజర్ పుష్పలత, ఉపాధి హామీ కూలీలు, తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా కాంగ్రెస్ పార్టీ ప్రచారం



పెద్దపల్లి,మే 01(జనంసాక్షి) : పెద్దపల్లి మండలం కనగర్తి, కాపులపల్లి,రాగినేడు, కుర్మపల్లి, బ్రాహ్మణపల్లి, బొంపల్లి, మేరపల్లి గ్రామాలల్లో మంగళవారం ఉపాధి హామీ కూలీలకు, గ్రామ ప్రజలకు పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ ను మే 13వ తేదిన జరిగే పార్లమెంటు ఎన్నికలలో భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ..ఉపాధి హామీ పథకాన్ని దేశంలో ప్రవేశపెట్టింది కాంగ్రెస్ పార్టీ అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి బండారి రామూర్తి, మాజీ ఎంపీపీ సందనవేణి సునీత ఎరాజేందర్ యాదవ్, మందల సత్యనారాయణ రెడ్డి, ఎడెల్లి శంకర్, మునుగొండ శ్రీధర్ పటేల్ ,కట్కూరి సుధాకర్ రెడ్డి , చింతపండు సంపత్, గుమ్మడి విజయ్, సూత్రపు పరమేశ్ , పూదరి మహేందర్, గంగుల వెంకటేష్, ఎనగందుల ప్రదీప్, వీరేశం, లక్ష్మణ్, జడల రాజు, గుర్రాల రాజు, శ్రీనివాస్, ఈర్ల పోచాల, బండారి సునీల్, నల్లపు తిరుపతి, చొక్కయ్య, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిదులు, నాయకులు, కార్యకర్తలు, ఉపాధి కూలీలు, గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ల సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి

**పెద్దపల్లి,ఏప్రిల్ 30(జనంసాక్షి) :** రేషన్ డీలర్లు తమ సమస్యలు పరిష్కరించాలని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావును మంగళవారం కలిసారు. పెద్దపల్లి మండల రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షునిగా కొత్తపల్లి డీలర్ ఎలబోతారం శంకర్, ప్రధాన కార్యదర్శిగా బ్రాహ్మణపల్లి డీలర్ గాండ్ల రవి, గౌరవ అధ్యక్షుడిగా బూషణవేన సురేష్ గౌడ్, కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈసందర్భంగా నూతన కార్యవర్గం ఎమ్మెల్యేను కలిసారు. కొత్తగా ఎన్నికైన వారికి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. డీలర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఎన్నికల అధికారులుగా జిల్లా అధ్యక్షులు బండారి వెంకటేశం, ప్రధాన కార్యదర్శి మద్దెల నర్సయ్య, పెరుక లింగయ్య వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్లు అడిచర్ల రమేష్, గుజ్జుల రవీందర్, పద్మ, కమలేష్, సంతు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలకు అందించిన సేవలు ప్రశంసనీయం

**– పురపాలక సిబ్బంది పదవి విరమణ కార్యక్రమంలో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

పెద్దపలి(జనంసాక్షి) : 33 సంవత్సరాలుగా ప్రజలకు క్షేత్రస్థాయిలో అందించిన సేవలు ప్రశంసనీయమని పదవి విరమణ పొందుతున్న సిబ్బందిని ఉద్దేశించి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పెద్దపల్లి పురపాలకసంఘం కార్యాలయంలో నిర్వహించిన పారిశుధ్య సిబ్బంది కల్వల సాయిలు, ఎలక్ట్రీషియన్ సిహెచ్. రామచంద్రం పదవీ విరమణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ప్రజలకు సేవ చేసేందుకు మనమంతా ఉద్యోగాలలో చేరామని, ప్రభుత్వ ఉద్యోగంలో చిన్న,పెద్ద అంటూ తేడా ఏమీ ఉండదని, ప్రతి ఒక్కరం ప్రభుత్వం కేటాయించిన బాధ్యతలను పూర్తిస్థాయిలో చిత్తశుద్ధితో నిర్వహించాలని అన్నారు. గత 33 సంవత్సరాలుగా పారిశుధ్య సిబ్బందిగా కె. సాయిలు, ఎలక్ట్రీషియన్ సిహెచ్ రామ చంద్రం అద్భుతమైన సేవలు అందించారని, అనేక మంది ప్రజలకు రోగాలు రాకుండా నియంత్రించారని, వారు చేసిన కృషికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నట్లు కలెక్టర్ అన్నారు. నేటితో పదవీ కాలం పూర్తిచేసుకొని పదవి విరమణ పొందుతున్న పురపాలక సిబ్బంది వారి కుటుంబ సభ్యులతో



ప్రశాంతంగా జీవనం గడపాలని, అదేవిధంగా పెద్దపల్లి పురపాలక సంఘానికి తమ అనుభవాన్ని వినియోగిస్తూ అవసరమైనప్పుడు సల హాలు, సూచనలు అందజేయాలని కలెక్టర్ కోరారు. మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, ఏఈ సతీష్, పారిశుధ్య ఇన్స్పెక్టర్ రామ్మోహన్, టౌన్ ప్లానింగ్ అధికారులు, పారిశుధ్య సిబ్బంది, సంబంధిత అధికారులు, పదవీ విరమణ పొందుతున్న సిబ్బంది కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

**పదవి విరమణ అనంతరం జీవితం సజావుగా సాగాలి**

కలెక్టరేట్ సూపరింటెండెంట్ వంగల మోహన్ రెడ్డి పదవి విరమణ అనంతరం జీవితం సజావుగా సాగాలని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆకాంక్షించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పదవీ విరమణ పొందిన కలెక్టరేట్ హెచ్ విభాగం సూపరింటెండెంట్ వంగల మోహన్ రెడ్డి కు కలెక్టరేట్ సిబ్బంది ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి పాల్గొన్నారు.



## ఎస్ఎస్ సి ఫలితాల్లో 'గాయత్రి' హవా

**విద్యార్థుల 100% ఉత్తీర్ణత**

పెద్దపల్లి(జనంసాక్షి) : మంగళవారంప్రకటించిన ఎస్ ఎస్ సి ఫలితాల్లో పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ కి చెందిన గడ్డం అభిరామ్ 9.8 జిపిఎ, బాలుసాని సాక్షిత 9.7 జిపిఎ మరియు పోలోజు వర్షిని 9.0 జిపిఎ సాధించడంతో పాటు 100% ఉత్తీర్ణత సాధించినట్లు గాయత్రి విద్యాసంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఇక ముందు చదివే కోర్సులలో కూడా కేవలం మార్కులపై దృష్టి పెట్టకుండా జ్ఞానము, నైపుణ్యము సాధించేలా బాగా చదివి పాఠశాలకు, తల్లిదండ్రులకు గొప్ప పేరు తేవాలని కోరుతూ ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను, గత 11 సంవత్సరాలుగా 100% ఉత్తీర్ణత సాధించడంలో కృషి చేసిన ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్, రజియుద్దీన్, లింగేశ్వర్, రిజ్వాన్, నవీన్ పాల్గొన్నారు..

### పదవ తరగతిలో 96.32 శాతం ఉత్తీర్ణత...

**జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి**



పెద్దపల్లి,(జనంసాక్షి) : పదవ తరగతి ఫలితాలలో పెద్దపల్లి జిల్లాలోని 96.32 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని జిల్లా విద్యా శాఖ అధికారి డి.మాధవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పదవ తరగతి పరీక్షలలో 7716 మంది విద్యార్థినీ విద్యార్థులు పరీక్షలు రాశారని, వీరిలో 7432 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడం జరిగిందని, 96.32 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. జిల్లాలో బాలురు 3874 మంది విద్యార్థులకు గాను 3688 మంది విద్యార్థులు (95.2 )శాతం, బాలికలు 3842 మందికి గాను 3744 మంది విద్యార్థులు (97.45) శాతం ఉత్తీర్ణత సాధించారని, పదవ తరగతి ఫలితాలలో రాష్ట్రంలోనే పెద్దపల్లి జిల్లా 8వ స్థానంలో నిలిచిందని అన్నారు.

కార్మిక హక్కుల కోసం...

## ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం పోరాడుదాం

**138వ మేడే సందర్భంగా ఇఫ్టు పిలుపు**

**బోధన్, మే 1 ( జనంసాక్షి ) :**

కార్మిక హక్కుల కోసంప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం పోరాడుదామని ఇఫ్టూ జిల్లా అధ్యక్షులు పుట్ట వరదయ్య పిలుపునిచ్చారు. బుధవారం 138వ మేడే ను పురస్కరించుకుని బోధన్ ఇఫ్టూ కార్యాలయం వద్ద ఎర్ర జెండాను జిల్లా అధ్యక్షుడు పుట్ట వరదయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అమెరికా దేశంలోని చికాగో నగరంలో 8గంటల పనిదినం కోసం కార్మికులు పోరాడి తమ హక్కులను సాధించడం జరిగిందన్నారు ప్రపంచ వ్యాప్తంగా కార్మికులు చికాగో పోరాట స్ఫూర్తితో ఉద్యమించి హక్కులను, సంక్షేమ పథకాలు సాధించుకోవడం జరిగిందని ఆయన స్పష్టం చేశారు. నేటి కార్పోరేట్ ప్రపంచీకరణ యుగంలో కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులు కాలారాయ బడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సంపద కోద్ది మంది చేతుల్లో పోగవుతున్నదని అసమానతలు పెరుగుతున్నాయని, శ్రమకు తగ్గ ఫలితం అందక కార్మికలోకం అవస్థలు ఎదుర్కోంటుందన్నారు. భారతదేశంలో గత 10ఏళ్ళ కాలంలో మోడీ ప్రభుత్వం దేశ సంపదను బడా కార్పొరేట్ సంస్థలకు అప్పనంగా అప్పచేబుతున్నదన్నారు. ఇఫ్టూ నాయకులు సురేష్, లక్ష్మణ్ గౌడ్, బోధన్ టిసిఎస్ అధ్యక్షుడు పి. గంగాధర్ గౌడ్, పివైఎల్ రాష్ట్ర నాయకుడు శ్రావణ్ కుమార్, రాజశేఖర్, వినోద్, రాజేందర్ గౌడ్, చెక్కి క్యాంపు సాయా గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## బీద కార్మికులకు ఉచిత భీమా సౌకర్యం

**ఆర్మూర్, మే 1 ( జనంసాక్షి):**

కార్మిక దినోత్సవం మే డే ను పురస్కరించుకొని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మోత్కూరి లింగ గౌడ్ వారి సతీమణి విజయ ఆధ్వర్యంలో భీద కార్మికులకు స్వీట్లు,పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 25 మంది కార్మికులకు ఒ కరోజు వేతనాన్ని ఉచితంగా అందించడం జరిగిందని వారన్నారు. అదేవిధంగా పట్టణంలో గల బీద కార్మికులకు 500 మందికి ఉచితంగా భీమా సౌకర్యాన్ని కల్పిస్తానని చెప్పారు. ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కార్మికులకు కోరారు.



## ప్రజలను మోసగించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ

పెద్దపల్లి,మే 01(జనంసాక్షి) : మోసపూరితమైన వాగ్ధానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌కు పార్లమెంట్ ఎన్నికల్లో ఓటుతో తగిన బుద్ధి చెప్పాలని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ప్రజలను కోరారు. కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని కూనారం, మంగపేట ,వెన్నంపల్లి గ్రామాలలో కొప్పుల ఈశ్వర్ కి మద్దతుగా మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి ఉపాధి హామీ కూలీల వద్ద ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ కారు గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను ఓటు అభ్యర్థించారు. అనంతరం కూలిలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఎంపీపీ నూనెటి సంపత్, యాదవ్, ఎంపీటీసీలు కొల్లూరి రమాదేవి – రాయమల్లు, జెట్టి దేవయ్య, నాయకులు నిదానపురం దేవయ్య, కొట్టె రవి , కొట్టే సమ్మయ్య, నరేండ్ల సదానందం,మాజీ సర్పంచ్ లు బుర్ర సదానందం,బొట్కు రవి, నాయకులు ముస్కు రవి, కుంభం రాజు, బుర్ర తిరుపతి, కానుగంటి శేఖర్,కారంగల రమేష్, కారుకూరి సత్యనారాయణ, మేడుదుల రాజకుమార్ నాగభూషణం,తొట్ల శ్రీనువాస్, ములకుంట్ల రమేష్,మహేష్, జనార్ధన్, కాంపెల్లి సతీష్, బీ ఆర్ ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గడ్డం వంశీకృష్ణ గెలుపుకు కృషి



పెద్దపల్లి,మే 01(జనంసాక్షి) : పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ గెలుపు కోసం కృషి చేస్తామని దళిత సంఘాల నాయకులు తెలిపారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో మంగళవారం విలేకరుల సమావేశంలో మహనీయుల ఆశయ సాధన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు బొంకూరి కైలాసం, అంబేడ్కర్ యువజన సంఘరాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుక్క చంద్రమౌళి, మాస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాసరి దశరథం, పొనగంటి రాజనర్సు అంబెడ్కర్ సంఘ సీనియర్ నాయకులు కుమ్మరి అంజయ్య, చిరంజీవి, శ్రీనివాస్, మల్లయ్య, మల్లయ్య పెరుక ఎల్లేష్ మాట్లాడారు.

## మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలల్లో 99 శాతం ఉత్తీర్ణత

**– జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మొహమ్మద్ మేరాజ్ మహ్మూద్**

పెద్దపల్లి,ఏప్రిల్ 30(జనంసాక్షి) : పదవ తరగతి ఫలితాలలో పెద్దపల్లి జిల్లాలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలల్లో 99 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మొహమ్మద్ మేరాజ్ మహ్మూద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో ఉన్న 3 మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలల నుంచి 10వ తరగతి పరీక్షలు రాసిన 129 మంది విద్యార్థులలో 128 విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని, ఒక విద్యార్థి మాత్రమే ఫెయిల్ కావడం జరిగిందని, 99 శాతం ఉత్తీర్ణత సాధించడంలో కృషిచేసిన ఉపాధ్యాయులు, సంబంధిత సిబ్బందికి, సహకరించిన ఇతర అధికారులకు ధన్యవాదాలు తెలుపు తున్నట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మొహమ్మద్ మేరాజ్ మహ్మూద్ ఆ ప్రకటనలో తెలిపారు.

# ఘనంగా మేడే వేడుకలు

## మాజీ సర్పంచ్ బిఆర్ఎస్ కు రాజీనామా


### కాంగ్రెస్ లో చేరిక



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మే 1 (జనం సాక్షి).**మాజీ సర్పంచ్ బిఆర్ఎస్ కు రాజీనామా చేసి కాంగ్రెస్ లో చేరాడు.వేములవాడ అర్బన్ మండల లోని ఆరేపల్లి గ్రామ మాజీ సర్పంచ్, అర్బన్ మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సిలివేణి మల్లేశం బిఆర్ఎస్ పార్టీకి బుధవారం రాజీనామా చేసి ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సమక్షంలో 50 మందితో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సమితి ఏర్పడినప్పటి నుండి నేను చురుకైన కార్యకర్తగా పని చేశానని ఆరెపల్లి గ్రామం మధ్యం ప్రాజెక్టులో ముంపునకు గురైన, అప్పటి ఎంపీ వినోద్ కుమార్,మాజీ ఎమ్మెల్యే రమేష్ బాబు,మాజీ మంత్రి కేటీఆర్ లకు ఎన్నోసార్లు మొరపెట్టుకున్న మా గ్రామ సమస్యలు తీర్చడంలో విఫలమయ్యారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో పాటు ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గెలుపొందగానే ముంపు సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రితో మాట్లాడడం, కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులకు రాజీనామా చేసి కాంగ్రెస్ లో చేరుతున్నామన్నారు.

## అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే ప్రజలను

### ముప్పు తిప్పలు పెడుతోంది జడ్పీటిసి మ్యాకల రవి



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మే 1 (జనం సాక్షి).**తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే ప్రజలను ముప్పు తిప్పలు పెడుతుందని వే ములవాడ అర్బన్ జెడ్పి టిసి మ్యాకల రవి అన్నారు .బుధవారం వేములవాడ అర్బన్ మండలం సంకపల్లి గ్రామంలో బిఆర్ఎస్ నాయకులతో కలిసి అయన పార్లమెంటు ఎన్నికల ప్రచారంని ర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ పార్లమెంటు సభ్యులు గెలిస్తేనే రాష్ట్రంలో నిధుల కోసం పార్లమెంట్లో తమ గొంతు వినిపిస్తారన్నారు. కాంగ్రెస్, బిజెపి పార్టీలు ప్రజలకు ఒరగా పెట్టేది ఏమీ లేదన్నారు.పలు కుల సంఘాల వారిని కలిసి కరీంనగర్ పార్లమెంటు అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ కు ఓటు వేసి గెలిపించాలని కోరమన్నారు.గతంలో కరీంనగర్ ను స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దిన ఘనత బోయిన్పల్లి వినోద్ కుమార్ దేనని అయన గుర్తు చేశారు.ఆయన వెంట ఎన్నికల ప్రచారంలో గ్రామ బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎం సి పి ఐ యు పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 1 (జనం సాక్షి)**మేడే ని పురస్కరించుకుని కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా కార్మిక మరియు ఎంసిపిఐయు పార్టీ జెండాను జిల్లా కార్యదర్శి జబ్బర్ నాయక్ జెండా అవిష్కరించడం జరిగింది.అనంతరం ఆయన మాట్లాడుతూ మేడే యొక్క ఆవశ్యకతను మరియు కార్మికులు హక్కులు గుర్తుచేశారు. మేడే పోరాట స్ఫూర్తితో కార్మిక, కర్షకుల కూలి నాలి, చిన్న, సన్నకారు యావత్తు కార్మికుల శ్రమ దోపిడీ చేస్తున్న కార్పొరేట్ సంస్థలకు, మరియు పెట్టుబడి ప్రైవేటు కంపెనీలకు వ్యతిరేకంగా, మరియు సమాన పనికి సమాన వేతనం కోసం జిల్లా వ్యాప్తంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బందారి మైపాల్ సదానందం సుజాత భార్గవి జంగయ్య బాలరాజ్ సయ్యద్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



**శంకరపట్నం, మే01(జనం సాక్షి):**ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలములో గ్రామ గ్రామాన లాల్ జెండాలను కార్మికులు కర్షకులు ఎగురవేసి పండగ వాతావరణాన్ని సృష్టించి బుధవారం మేడేను ఘనంగా నిర్వహించారని కన్నాపూర్ గ్రామ ఎంపిటిసి మోతే భాగ్యలక్ష్మి ఎల్లారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఎంపిటిసి భాగ్యలక్ష్మి ఎల్లారెడ్డి మాట్లాడారు. కార్మికులు శ్రమించి పనులు చేస్తేనే అన్ని వర్గాల ప్రజానీకానికి సకల వసతులు ఏర్పడుతున్నాయని కార్మికుల కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయ సహకారాన్ని అందించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాపాడి వారికి అండగా ఉండాలని కోరారు.సిపిఎం మండల కార్యదర్శి రాజిరెడ్డి, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్టల సమ్మయ్య మాట్లాడుతూదేశంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కార్పొరేట్ సంస్థల యజమానులకు ఊడిగం చేస్తున్నారని, సిపిఎం మండల కార్యదర్శి వెల్మారెడ్డి రాజిరెడ్డి, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పిట్టల సమ్మయ్య అన్నారు. బుధవారం ప్రపంచ కార్మిక దినోత్సవం పురస్కరించుకొని ఘనంగా మేడే ఉత్సవాలను కరీంనగర్ జిల్లా ,మానకొండూరు నియోజకవర్గం, శంకరపట్నం మండలంలో కేశవపట్నం మండల కేంద్రంలో, కొత్తగట్టు, గద్దపాక, ఎరడపల్లి, మొలంగూర్, కన్నాపూర్ ,లింగాపూర్ తాడికల్, గ్రామాలతో పాటు పలు గ్రామాల్లో కార్మికులు, కర్షకులు లాల్ జెండాలు ఎగురవేసి ఘనంగా మేడే ఉత్సవాలను పండగ వాతావరణం లో జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ, కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం కార్మిక, కర్షక,ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ,కార్పొరేట్లకు ఊడిగం చేస్తుందని,త్యాగాలు,పోరాటాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించాలని నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని,కార్మిక చట్టాల పునరుద్ధరణకై దేశంలోని బిజెపి ప్రభుత్వాన్ని ఓడించాలని దేశాన్ని రాజ్యాంగాన్ని ప్రజలను రక్షించుకోవాలని పిలుపునిచ్చారు,అమెరికా నగరం హే మార్కెట్లో 1886 మే 1న సమ్మె చేయాలని నిర్ణయించిన ప్రపంచ కార్మికుల సమైక్య సోషలిస్టు మరియు కార్మిక సంఘాల సమ్మె హే మార్కెట్లో భారీ నిరసన ప్రదర్శన ఎనిమిది గంటల పరిధినంకై కదం తొక్కిన కార్మికులు పెట్టుబడిదారులు,వారి గుండాలు,పోలీసులు జరిపిన తుపాకుల కాలుపుల్లో చనిపోయిన వారి రక్తం తలసి ఎగిరిసిన ఎర్రజెండే మేడే అని అన్నారు.75 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో పౌర ప్రజాసామ్య పాలన అంతమైందని పెట్టుబడిదారీ విధానం కొనసాగుతుందని కార్మిక వర్గం దిశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలు 29 చట్టాలను సమూలంగా రద్దుచేసి పెట్టుబడుదారులకు అనుకూలంగా నాలుగు కోడ్ లను తెచ్చిందని, పెన్షన్ చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.సివిల్ సప్లై హమాలి కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ఎగుమతి-దిగుమతి రేట్లు క్వింటాలకు రూ.40/- పెంచాలని,హమాలి,ఆటో,ట్రాన్స్పోర్ట్ కార్మికులకు సమగ్ర సంక్షేమ చట్టాన్ని తేవాలని,భవన నిర్మాణ కార్మికుల మరణానికి 10 లక్షల చెల్లించాలని ఐదు వేల పెన్షన్ ఇవ్వాలని,సింగరేణి కాంటాక్ట్ కార్మికులను ఆర్టీసీలో పనిచేస్తున్న ప్రైవేట్ హైర్ బస్ డ్రైవర్లను పర్మనెంట్ చేయాలని సింగరేణిలో గుర్తింపు పత్రం ఇవ్వాలని,ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి ఆర్టీసీ ఉద్యోగుల సిపిఎస్ డబ్బులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడి, ఆశ,మధ్యాహ్న భోజనం కార్మికులకు 26,000 కనీస వేతనం చెల్లించాలని తగ్గించాలని అన్నారు.ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించాలని బ్యాంకులను కుదించారదని, గ్రామపంచాయతీలో మల్టీపర్పస్ విధానాన్ని సవరించి పెండింగ్లో ఉన్న జీతాలను చెల్లించాలని,అన్ని రకాల కాంట్రాక్ట్,ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని,ఉపాధి హామీ కార్మికులకు 200 రోజుల పని దినాలు కల్పించి రోజుకు 600 రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు జిల్లాలోని కార్మికులు కర్షకులు అందరూ మేడే ఉత్సవాన్ని ఘనంగా జరుపుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల మండల నాయకులు, కార్యకర్తలు, జయ రాములు, జూల శ్రీనివాస్, బిక్షపతి, సత్యనారాయణ, తిరుపతి, రాజు, కన్నం సదానందం, ఉపాధ్యక్షుడు తాడవేని రవి, మహేందర్, నాగరాజు, మల్లేష్, తిరుపతి, దొమ్మేటి వెంకటస్వామి, పిట్టల రామస్వామి చాగంటి అంజయ్య.జఖపట ధివయ.బొజ్జ సంపత్, మేకల రవి చిట్యాల బిక్షపతి, ఏం డి ఆలీ, పెయింటర్ సంఘం వెంకన్న, ఆటో యూనియన్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులు ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలి వెంకట్ గౌడ్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 1 (జనం సాక్షి)**రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడుకోవడానికి కార్మికులు ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వెంకట్ గౌడ్ పిలుపునిచ్చారు. బుధవారం మేడే సందర్భంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మేడే ఉత్సవం లో బాగంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వెంకట్ గౌడ్ మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మికులు ప్రజలు సాధించుకున్న హక్కులను హరించి వేస్తుందని బిజెపి ప్రభుత్వం వచ్చిన పది సంవత్సరాల్లో కార్మికుల హక్కులను ఒకటి ఒకటిగా తొలగించుతుందని విదేశీబడా కార్పొరేట్లకు ఆర్థిక ప్రయోజనం చేయడానికి కార్మిక చట్టాలను సవరించిందని స్వాతంత్రోద్యమ కాలంలోనే కార్మిక వర్గం తెల్లదొరలతో పోరాడి సాధించుకున్న సమిష్టి బేరసారాల హక్కును సమ్మె హక్కును ప్రాథమిక హక్కులను నాలుగు లేబర్ కోడ్స్ పేరుతో రద్దు చేసిందని కేంద్రం ఎనిమిది గంటల పని దినాన్ని రద్దుచేసి 12 గంటల పని దినాన్ని ప్రవేశపెట్టి యజమానులకు మేలు చేయాలని చూస్తుందని కార్మికులకు పని భారం పని గంటల పెరుగుదలను పెంచి విదేశీ పెట్టుబడిదార్లకు సైతం రెడ్ కార్పొరేట్ వేస్తుందని ఇలాంటి కార్మిక వ్యతిరేక బిజెపి పార్టీని మేడే సాక్షిగా గద్దెదించాలని సిపిఎం పార్టీ కామారెడ్డి జిల్లా కార్యదర్శి వెంకట్ గౌడ్ పిలుపునిచ్చారు. మోడీ సర్కార్ ఈ పది సంవత్సరాల పాలనలో కార్మిక హక్కులన్నిటిని హరించివేసి భూటకపు వాగ్దానాలతో పార్లమెంటు ఎన్నికల్లో గెలవడానికి కుల మత ఘర్షణలకు తావిచ్చి కార్మికుల మధ్య అనైక్యతను చేకూర్చాలని చూస్తుందని కార్మికులు గమనించి ఐక్య పోరాటాలకు మేడే సాక్షిగా సిద్ధం కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వెంకట్ గౌడ్ తో పాటు సుదర్శన్, ప్రభాకర్, రాజు, బాలనర్సు, భాస్కర్, సాయి రెడ్డి, మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో బిజెపి పార్టీ, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధికారంలోకి రావడం ఖాయం



**మే 1 (జనం సాక్షి).**దేశంలో బిజెపి పార్టీ, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధికారంలోకి రావడం ఖాయం ప్రజా దరణ చూసి కాంగ్రెస్ఆ టీరఎస్ నేతలు బి జెపి అగ్ర నేతల ప్రచారాన్ని వక్రీకరించి సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని బిజెపి పార్టీ తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు కొమురయ్య అన్నారు. మంగళవారం కరీంనగర్ జిల్లా మానకొ ండూరు నియోజకవర్గం శంకం ˘పట్నం మండలంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కొమురయ్య మాట్లాడారు. 2014,లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో దేశ ప్రజలు బిజెపి పార్టీని ఆదరించి గెలిపిస్తే ప్రధానవ ంత్రిగా నరేంద్ర మోడీ బాధ్యతలు చేపట్టి, పేద ప్రజల సంక్షేమ ధ్యేయంగా యావత్తు దేశంలోని పేద ప్రజలకు అందే విధంగా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి నిధులు విడుదల చేశారని, ఆ ప్రజాధారణతో 2018 లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో రెండోసారి బిజెపి కూటమి అభ్యర్థులకు దేశ ప్రజలు పట్టం కట్టి రెండోసారి దేశ ప్రధానిగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి నేటి వరకు అనేక సంక్షేమ ఒక పథకాలతో రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే లక్ష్యముగా నిధులు విడు దల చేస్తున్నారని పేర్కొన్నారు, తెలంగాణలో బీ ఆర్ఎస్ ప్రభు త్వం ముఖ్యమంత్రి కేసీఆర్ నిరంకుశ పాలన కొనసాగించి బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథల పథకాలను పక్కకు నెట్టి తెలం గాణలో కేసీఆర్ ముఖ్యమంత్రి తన ఇష్టాన ుసారంగా నిధులను ఖర్చుపెట్టి పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందకుండా చేశాడని ఆరో పించారు. 2024 లో జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికల్లో దేశంలో బిజెపి పార్టీకి ప్రజల ఆదరణను చూసి ఓర్వలేక, బిజెపి అగ్ర నేతల ఎన్నికల ప్రచారంలో ప్రసంగించిన మాటలను వక్రీకరించి బిజెపి పార్టీపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్, బీ ఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారాలు మానుకోవాలని హెచ ్చరిం చారు లేకుంటే తగిన మూల్యం చెల్లిం చుకోవాల్సి వస్తు ందని హితవు పలికారు. 2018 లో జరిగిన కరీంనగర్ పార్లమెంటు ఎన్నికల్లో ఆదరించి గెలిపి ించిన బిజెపి అభ్యర్థి అయిన బండి సంజయ్ ప్రజా నా యకు డని, ప్రజా సమస్యల పరి ష్కారం కోసం పోరాటం చేస్తే గత బిఆర్ఎస్ ప్రభుత్వం ముఖ్య మంత్రి కేసీఆర్ 100 అక్రమ కేసులు, నిర్బంధం చేసి జైలుకు పంపిందని, మే 13న జరిగే ఎన్నికల్లో కరీంనగర్ పార్లమెంటు సభ్యునిగా స్థానిక బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బీసీ బిడ్డడు పేదల పక్షాన పోరాటాల యోధుడు ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేసి జైలు 100 కేసులు ఎదుర్కొంటున్న బండి సంజయ్ కమలం పువ్వు గుర్తుకు ఓటేసి రెండోసారి పార్లమె ంటుకు పంపిం చాలని ప్రజలను కోరారు. శంకరపట్నం మండల ంలో పార్టీ నాయకులు కార్యకర్తలు బిజెపి ఎంపీ అభ్యర్థి పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ గెలుపు కోసం గడపగడపకు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిం చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ఏనుగుల అనిల్, జిల్లా ప్రధాన కార్యదర్శి మాద వెంకట్రెడ్డి అధికార ప్రతినిధి అలివేలి సమ్మిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి దాసారపు నరేందర్, నాయకులు శ్రీనివాస్, జైపాల్, శివారెడ్డి, రాజు, కుమార్, అశోక్, మల్లేష్, మహేందర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, తోపాటు ఇన్చార్జులు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మే డే వేడుకలు



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మే 1 (జనం సాక్షి).**మే డే వేడుకల సందర్భంగా బుధవారం వేములవాడలో పలు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఎర్రజెండా రెపరెపలాడింది. సిఐటియు మున్సిపల్ యూని యన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం అశోక్ ఆధ్వర్యంలో అమర వీరుల స్థూపం నుండి మున్సిపల్ కార్యాలయం వరకు కార్మికులు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మే డే జెండాను ఎగరవేశారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి రాజు మాట్లాడుతూ కార్మిక లోకానికి మేడే శుభాకాంక్షలు తెలియజేశారు. పెట్టుబడిదారుల కబంధ హస్తాల నుండి విముక్తి, స్వేచ్ఛ హక్కులను పొంది సమాజ నిర్మాణంలో రక్తం చెమటగా ధారపోసి కార్మికుల శ్రమను గుర్తించి గౌరవించబడే రోజు మేడే అన్నారు. అమెరికా లోని చికాగో నగరంలో కార్మి కులు పోరాడితే పోయేది ఏము ంది బానిస సంకెళ్లు తప్ప అనే నినాదంతో కార్మికులు ఉద్యమం చేసి ప్రాణాలు సైతం కోల్పో యి,18 గంటలు ఉన్న పని దినా లను 8 గంటల పని దినాలకు తగ్గించుకున్నారన్నారు. పెత్తందా రుల వ్యవస్థలో కార్మికు లను బాని సల కంటే హీనంగా చూశారని ట్రేడ్ యూనియన్లు ఏర్పడడం వల్ల కార్మికుల్లో చైతన ్యం పెరిగింద న్నారు,కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో ఎవరు బయటకు రానప్పుడు మున్సిపల్ కార్మికులు ప్రాణాల సైతానికి తెగించి ఎనలేని సేవలు చేసి ఫ్రంట్ లైన్ వారియర్స్ గా నిలబడ్డారని, పట్టణం పరిశుభ్రంగా ఉందంటే అది కేవలం మున్సిపల్ సానిటేషన్ సిబ్బంది వల్లేనని మున్సిపల్ కార్మికుల సేవలు వెలకట్టలేనివన్నారు. మున్సిపల్ కార్మికులకు ఎలాంటి సమస్యలు ఉన్న ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వారి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. హమాలీ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు పొలాస నరేందర్ కార్మికులతో కలిసి మొదటి బైపాస్ రోడ్డులో జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్,నాయకులు అన్నారం ,సిఐటియు నాయకులు ఎగుమంటి ఎల్లారెడ్డి,ముక్తికాంతం అశోక్, ఎర్రవెల్లి నాగరాజు,యూనియన్ నాయకులు,మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

# వడ దెబ్బకు గురికాకుండా కాకుండా ప్రజలు

## అప్రమత్తంగా ఉండాలి జిల్లా కలెక్టర్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 1 (జనం సాక్షి)**జిల్లాలో రోజురోజుకు అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నదృష్ట్యా ప్రజలు వడదెబ్బకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని,జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అత్యవసరమైతే తప్ప ఉదయం 11 నుండి మధ్యాహ్నం 4 గంటల వరకు ఎండలో బయటకు వెళ్ళరాదని అన్నా రు. ప్రయాణాలు తెల్లవారుజామున వెళ్లేలా ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. బయటికి వెళ్లేటప్పుడు తప్పనిసరిగా టోపీ లేదా తలపాగా ధరించాలని, గొడుగులు సైతం తీసుకెళ్లాలన్నారు.వృద్ధులు, చిన్నారులు నీడపట్టునే ఉండేలా చూసుకోవాలన్నారు.ప్రతి ఒక్కరు శరీరంలో నీటి శాతం తగ్గకుండా రోజు బాగా నీరు త్రాగుతుండాలన్నారు. నలుపు, ముదురు రంగు దుస్తులు ధరించవద్దని అన్నారు. బయటికి వెళ్లేటప్పుడు తప్పక వాటర్ బాటిల్ తీసుకెళ్లాలని సూచించారు.మజ్జిగ, కొబ్బరి బొండాలు,ఓ ఆర్ ఎస్ ద్రవం,నిమ్మరసం వంటివి తాగడం ఆరోగ్యానికి శ్రేయస్కరమని అన్నారు.చిన్నారులు ఎండలో ఆడుకోవడానికి వెళ్లకుండా తల్లిదండ్రులు వారిని కనిపెట్టుకొని ఉండాలన్నారు. ఉపాధి హామీ పనులకు వెళ్లే కూలీలకు నీడ కల్పించడమే గాక తాగునీరు, ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు అందుబాటులో ఉండేలా సంబంధిత అధికారులు చొరవ తీసుకోవాలన్నారు.వడదెబ్బ లక్షణాలు కనిపించిన వెంటనే సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందాలని కలెక్టర్ సూచించారు.

# 138 వ మేడే వేడుకలు ఘనంగా



**ముస్తాబాద్ మే 1 ( జనం సాక్షి)** ముస్తాబాద్ మండలం గూడూరు గ్రామంలో మేడే సందర్భంగా హమాలీ సంఘం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేసినా సంఘం అధ్యక్షులు పుల్లూరి కిషన్ మే డే సందర్భంగా జెడా ఆవిష్కరించారు , అనంతరం గ్రామంలో, రాలి నిర్వహించారు కార్మిక చట్టాలను కార్మికులకు వివరించారు ఈ కార్యక్రమంలో కార్యదర్శి గీసా బాలనర్స్ పార్టీ గూడూరు గ్రామ శాఖ అధ్యక్షులు తాటాకర్ల ప్రభాకర్ గ్రామ మాజీ ఉపసర్పంచ్ పద్మ నాంపల్లి బిఆర్ఎస్ పార్టీ గ్రామ యూత్ అధ్యక్షులు వంగూరి దిలీప్ హమాలీ సంఘం సభ్యులు పాల్గొన్నారు

# బుద్దె రాజేశ్వర్ కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీ అరవింద్ ధర్మపురి



**బోధన్, మే 1 ( జనంసాక్షి ) :** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బుద్దె రాజేశ్వర్ కుటుం బాన్ని బుధవారం నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అరవింద్ ధర్మపురి పరామర్శించారు. ఈ సందర్భంగా ఎంపీపీ బుద్ధి రాజేష్ సావిత్రి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు ఎంపీ వెంట బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి, వడ్డీ మోహన్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు ప్రవీణ్, అసెంబ్లీ కన్వీనర్ కూరెళ్ళ శ్రీధర్, జిల్లా నాయకులు సుధాకర్ చారి, బోధన్ పట్టణ అధ్యక్షులు కొలిపాక బాలరాజు, గ్రామస్తులు సాలూర షకీల్, ఇల్తేపు శంకర్ తదితరులు ఉన్నారు.

# వృత్తి విద్యా కోర్సులలో శిక్షణ సయ్యద్

సెట్విన్ క్రింద వివిధ వృత్తి విద్యా కోర్సులలో శిక్షణ ఇవ్వనున్నామని సెట్విన్ కో-ఆర్డినేటర్ సయ్యద్ మొయిజుద్దీన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.డి సి ఎ పిజిడిసిఎ, టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్, బ్యూటీషియన్, మగ్గం వర్క్, మొహంది కోర్సులలో శిక్షణ ఇవ్వను న్నామ్మన్నారు. కోర్సు ఫీజులో 50 శాతం రాయితీతో పాటు ఉచితంగా స్టడీ మెటీరియల్ అందిస్తామని ఆయన తెలిపారు. కోర్సు పూర్తి చేసిన తరువాత సెట్విన్ సంస్థ ద్వారా సర్టిఫికెట్ అందజేస్తామని చేసుకోవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు. వివరాలకు 7386180456 లేదా 7989759121 ఫోన్ నెంబర్ను సంప్రదించవలసినదిగా కో ఆర్డినేటర్ తెలిపారు.

# కార్మిక హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాలు

### పోరాటాలతోనే మా హక్కులు సాధిస్తాం

### ట్రేడ్ యూనియన్ నాయకులు అబ్దుల్ సలీం



**సుల్తానాబాద్,మే 01 (జనంసాక్షి) :** ఎనిమిది గంటల పని విధానాన్ని కార్మికుల హక్కులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని పనికి తగ్గ వేతనం పని దినాలను తగ్గించక కార్మికుల శ్రమను దోచుకుంటున్నారని ట్రేడ్ యూనియన్ నాయకులు అబ్దుల్ సలీం ఆరోపించారు. బుధవారం 138వ మే డే కార్మిక దినోత్సవాన్ని స్థానిక మార్కెట్ కార్యాలయ ఆవరణలో ఘనంగా నిర్వహించి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అబ్దుల్ సలీం మాట్లాడుతూ 1886లో జరిగిన ఉద్యమ తీరు పై కార్మికులకు వివరించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హమాలి సంఘం అధ్యక్షులు సౌతకారి రాజు, దడువాయి శ్రీనివాస్, జూపాక కుమారస్వామి, అమీర్ శెట్టి తిరుపతి, చాటసడెం అధ్యక్షురాలు మరియమ్మ, నాయకులు రాములు, శేఖర్, లక్ష్మణ్, అమన్, రాదండి శ్రీనివాస్ తో పాటు అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

## కొదురుపాకలోబిజెపి ఇంటింటా ప్రచారం



**సుల్తానాబాద్,మే 01(జనంసాక్షి)** : మండలం లోనికోదురుపాక గ్రామంలో బుధవారం గడప గడపకు బిజెపి కార్యక్రమాన్ని బిజెపి ఓబీసీ మోర్చా పెద్దపల్లి జిల్లా ప్రధానకార్యదర్శి చాతరాజు రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగామోడీ మన దేశానికి చేసిన అభివృద్ధి పనుల గురించి తెలియజేయడం జరిగింది, మరో సారి మన మోదీ సర్కార్ రావాలి అని భారత్ ను ప్రపంచంలోనే అతనున్నత స్థాయి కి తీసుకెళ్లిన మోడీ వచ్చే ఎన్నికల్లో 400స్థానాల పైచిలుకు వస్తాయని చాత్రాజు రమేష్ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. పెద్దపల్లి బిజెపి పార్లమెంట్ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ ను భారీ మెజార్టీతో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించి,మోడీ కి కానుకగా ఇవ్వాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్, బి ఆర్ఎస్ పార్టీలు అవినీతిలో కుటుంబ పాలనకు చరమ గీతం పాడాలన్నారు. కాంగ్రెస్ బి ఆర్ఎస్ ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదు అని చాత్రాజ్ రమేష్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సట్టు శ్రీనివాస్, చాతరాజు అజయ్, రామగిరి రాజకుమార్, చాతరాజు వెంకటేష్, మామిడి రాజు, మడుపు కుమారస్వామి, శ్రీనివాస్, బాలాజీ పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన వాడవాడల ఎగిరిన ఎర్రజెండాలు

## ఘనంగా మేడే వేడుకలు

**సుల్తానాబాద్,మే 01(జనంసాక్షి) :** మేడే వేడుకలను కార్మికులు కర్షకులు ఘనంగా నిర్వహించి స్వీట్లు పంపిణీ చేశారు. మండలంలోని కదంబ పూర్ గ్రామంలో కార్మిక నాయకుడు గోస్కుల సదయ్య ఆధ్వర్యంలో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించి జెండా ఆవిష్కరించారు. అనంతరం కార్మికులను శాలువాలతో సత్కరించారు. సుల్తానాబాద్ మున్సిపల్ కార్యాలయం ముందు పాక మహేష్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు మేడే సందర్భాన్ని పురస్కరించుకొని జెండా ఆవిష్కరించి సీట్లు పంపిణీ చేశారు. తాపీ మేస్త్రి కార్యాలయంలో తాపీ కార్మికులు మే డే ను ఘనంగా నిర్వహించి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గోస్కుల సదయ్య, పాక మహేష్ తదితరులు మాట్లాడుతూ కార్మికుల పని గంటలు తగ్గించాలని శ్రమకు తగ్గ వేతనాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాలరాస్తూ శ్రమను దోచుకుంటున్నారని ఇప్పటికైనా 8 గంటల పని విధానాన్ని అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.



# మే 13వ న కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటేద్దాం

### గడ్డం వంశీకృష్ణ ను పార్లమెంటు పంపిద్దాం. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే విజయ రమణారావు



**సుల్తానాబాద్,మే 01(జనంసాక్షి) :** సుల్తానాబాద్ మండలం గొల్లపల్లి, నారాయణరావు పల్లి , సాంబయ్య పల్లి ,గర్రెపల్లి, బొంతకుంటపల్లి, నరసయ్య పల్లి, నీరుకుల్ల మున్సిపల్ పరిధిలోని యాదవ్ నగర్, మార్కండేయ కాలనీ లలో బుధవారం పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ ను,గెలుపు కోసం ఉపాధి హామీ కూలీలను, ప్రజలను కలిసి కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 5 న్యాయ గ్యారంటీలను ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి వంశీకృష్ణ నుభారీ మెజారిటీతో గెలిపించాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావుఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సమావేశాలలో గొల్లపల్లి మాజీ సర్పంచ్ సీనియర్ కాంగ్రెస్ నేత బండారి రమేష్, ఇతర కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులతో కలిసి మాట్లాడుతూ...తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ కేంద్రంలో రాహుల్ ప్రధానమంత్రి చేస్తే ఐదు పథకాలను ప్రవేశపెట్టడం జరుగుతుందని అన్నారు. స్వామినాథన్ కమిటీ ప్రకారం అన్ని పంటలకు మద్దతు ధర, ఉపాధి హామీ కూలీలకు రూపాయలు 400 పెంపు, ప్రతి తెల్ల రేషన్ కార్డు ఉన్న మహిళకు లక్ష రూపాయలు, సంవత్సరముకు 30 లక్షల ఉద్యోగాలు, రాజీవ్ ఆరోగ్యశ్రీ 25 లక్షలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఇండ్లు లేని వారందరికీ జూన్ 15 నుంచి ఇందిరమ్మ ఇండ్లకు ఐదు లక్షలు ఇవ్వడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో అంతటి అన్నయ్య గౌడ్, మినుపాల ప్రకాష్ రావు, దన్నాయక దామోదర రావు , చిలుక సతీష్, సాయిరి మహేందర్, కల్లెపల్లె జాని, పన్నాల రాములు, పులి అనుష వెంకటేష్, మాజీ సర్పంచ్ బండారి రమేష్ నామని రాజీ రెడ్డి, రాజి రెడ్డి, తిరుపతి రెడ్డి, పొన్నం చంద్రయ్య, కోటగిరి విజయేందర్, పొన్నం అశోక్, దాసరి రమేష్, దాసరి సతీష్, తిరుమల రావు, శ్రవణ్, శంకర్, కోటగిరి రమేష్, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు, కౌన్సిలర్లు చింతల సునీత రాజు, రాజయ్య, కుమార్ కిషోర్, రఫిక్, బిరుదు కృష్ణ, వేగోళం అబ్బయ్య గౌడ్, సాయిరి మహేందర్, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ ,తొర్రికొండ ప్రభాకర్ తో పాటు నాయకులు, కార్యకర్తలు, ఉపాధి హామీ కూలీలు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# రైతు పొలాల్లో నుండి జోరుగా అక్రమ మట్టి తరలింపు

### హిటాచి, పెద్ద టిప్పర్లతో మట్టి తరలిస్తున్న, ఓకే టిప్పర్ పట్టుకున్న తహసిల్ సిబ్బంది

**సుల్తానాబాద్,మే 01(జనంసాక్షి) :** ఎలాంటి అనుమతులు లేకుండా రైతు పొలంలో నుండి ఓ కాంట్రాక్టర్ అక్రమంగా హిటాచి వాహనంతో పెద్దపెద్ద టిప్పర్ల ద్వారా అక్రమ మట్టి తరలిస్తున్నారు. బుధవారం గట్టేపల్లి శివారు సర్వేనెంబర్ 532లోమట్టి తరలిస్తున్న క్రమంలో పొలాలకు వెళ్లాల్సిన పిల్ల కాలువలను ధ్వంసం చేసి మట్టిని తరలించుకు పోతుండగా తహసిల్దార్ మధుసూదన్ రెడ్డికి సమాచారం అందిన వెంటనే ఆర్ఐ శ్రీవాణి సంబంధిత మట్టి తరలింపు పొలాల వద్దకు వెళ్లి ఒకే ఒక్క లారీ టిప్పర్ను తహసిల్దార్ కార్యాలయానికి తరలించారు. మట్టి తీయడానికి ఉపయోగించిన హిటాచి వాహనంతో పాటు ఇంకా ఆరు మట్టి తరలిస్తున్న పెద్ద టిప్పర్లను వదిలి వేశారు. అక్రమ మట్టి తరలింపు దందా రోజురోజుకు సుల్తానాబాద్ మండలంలో జోరుగా కొనసాగుతుంది. కాంట్రాక్టర్లతోపాటు, మట్టి మాఫియా ప్రభుత్వ స్థలాలను ఎంచుకొని తద్వారా సెలవు దినాలలో మట్టి అక్రమ వ్యాపారం యదేచ్ఛగా కొనసాగిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. అక్రమ మట్టి వ్యాపారం ద్వారా ఇప్పటికే మట్టి మాఫియా కాంట్రాక్టర్లు కోట్లాది రూపాయల మట్టిని సొంత పనులకు ఉపయోగించుకొని



రియల్ ఎస్టేట్ ఇంటి నిర్మాణాలకు కూడా అధిక ధరలకు విక్రయిస్తున్నారు. వీరి వ్యాపారం మూడు పువ్వులు ఆరుకాయలుగా కొనసాగుతూ లక్షలాది రూపాయలు ఆర్జిస్తున్నారు. సామాన్యునికి మట్టి కావాలంటే పెద్ద మొత్తంలో డబ్బులు తీసుకుంటూ అక్రమ మట్టి వ్యాపారం చేస్తున్న సంబంధిత అధికారులు చూచి చూడనట్టు వ్యవహరించడం ద్వారా వారితో కుమ్మక్కయ్యారా అన్న అనుమానాలు వారికి అలవాటుగా మారింది. జిల్లా కలెక్టర్ తో పాటు సంబంధిత గండి పడకుండా చర్యలుచేపట్టాలనిపలువురు ప్రజలు కోరుతున్నారు.

### ఉపాధి హామీ కూలీలకు ఓటు హక్కు

#### వినియోగంపై అవగాహనజెండర్ స్పెషలిస్ట్ స్వప్న

**సుల్తానాబాద్,మే 01(జనంసాక్షి) :** సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి గ్రామంలో బుధవారం ఉపాది హమీ కూలీలకు మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ స్వప్న మహిళా హక్కులు, చట్టాలు, ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ స్వప్న మాట్లాడుతూ, బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా మహిళా సంరక్షణ, అత్యవసర సమయాలలో సంప్రదించవలసిన హెల్ప్ లైన్ నెంబర్స్, సఖీ కేంద్రం సేవలు, లింగ వివక్షత, పి.సి పి.ఎన్.డి.టి చట్టం,చేకూరే లేబర్ కార్డు, సుకన్య సమృద్ధి యోజన వంటి కేంద్ర, గురించి వివరించారు. అనంతరం కులీలతో ఓటర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శంకర్, ఫీల్డ్ అసిస్టెంట్ శారద, కూలీలు, తదితరులు పాల్గొన్నారు.

## గర్రెపల్లి లో బిజెపి ఇంటింటా ప్రచారం



**సుల్తానాబాద్,మే 01(జనంసాక్షి) :** మండలంలోని గర్రెపల్లి గ్రామం లో బుధవారం బిజెపి మండల్ అధ్యక్షులు రాజన్న పటేల్ పిలుపు మేరకు బిజెపి ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది. అందులో భాగంగానరేంద్ర మోదీ ని మూడవ సారి దేశానికి ప్రధాని కావాలని అందుకోసం పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గోమాసే శ్రీనివాస్ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. బిజెపి ప్రభుత్వం నరేంద్ర మోదీ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను, అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు కరపత్రాలు, స్టిక్కర్స్ ద్వారా వివరించడం జరిగింది. గర్రెపల్లి గ్రామములో ఉపాధిహామీ పథకం కింద పని చేస్తున్న కూలీలకు ఉపాధి కల్పించిన పార్టీ బిజెపి అని వారు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా బిజెపి ఓబిసి మండల అధ్యక్షులు వడ్లకొండ మహేష్ గౌడ్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ రాష్ట్రంలో చేసిన అనేక సంక్షేమ పథకాలను చూసి బిజెపికి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఉపాధి హామీ పనులు, వ్యక్తిగత మరుగుదొడ్లు, వైకుంఠ దామాలు, పీఎం పథకం క్రింద ఇంటి నిర్మాణాలు, రూర్బన్ పథకం ద్వారా కోట్లాది రూపాయలు వెచ్చించి రోడ్ల నిర్మాణం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు పసిడ్ల రాజు. బిజెపి కార్యకర్తలు గండి రాము ,పప్పు సంపత్, మద్దెల రాజు ,శ్రావణ్, రాజు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సోమారం చౌరస్తా లో కార్మిక దినోత్సవం జరుపుకున్న హామాలి సంఘం

### అధ్యక్షులు కచ్చు శ్రీనివాస్



**సైదాపూర్ మే 01 (జనం సాక్షి):**-మండలంలోని సోమారంలో హామాలి సంఘం ఆధ్వర్యంలో కార్మిక దినోత్సవఎన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కచ్చు శ్రీనివాస్ మాట్లాడుతూ చాలా దేశాల్లో మే డేని సెలవు దినంగా పాటిస్తారు. ఈ కార్మిక దినోత్సవ ఆవిర్భావాన్ని ఏ ఒక్క దేశానికో, సంఘటనకో ముడిపెట్టలేమన్నారు. కానీ 1886లో షికాగోలోని హే మార్కెట్‌లో జరిగిన కార్మికుల ప్రదర్శనే ఈ మేడే పుట్టుకకు పునాది వేసిందని, కార్మికులకు ఎనిమిది గంటల పని విధానం గురించి నినదిస్తూ 1886, మే1న చాలామంది కార్మికులు పోరాటం చేపట్టారనీ, దానికి మద్దతుగా నాలుగు రోజుల తరవాత షికాగోలోని హే మార్కెట్‌లో చాలామంది ప్రదర్శన నిర్వహించారన్నారు. కానీ ఆ ప్రదర్శన ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు జరిపిన కాల్పుల్లో కొందరు కార్మికులు చనిపోయారన్నారు.ఆ సంఘటన అనంతరం 1889 నుంచి 1890 వరకు అనేక దేశాల్లో కార్మికుల ఉద్యమాలూ, నిరసన ప్రదర్శనలూ చోటుచేసుకున్నాయనీ 1890, మే 1న బ్రిటన్‌లోని హైడ్ పార్క్‌లో చేపట్టిన ప్రదర్శనకు దాదాపు 3 లక్షల మంది కార్మికులు హాజరయ్యారు. రోజులో కేవలం 8 గంటలు మాత్రమే పనివేళలు ఉండాలన్నదే ఆ ప్రదర్శనలో పాల్గొన్న వారి ప్రధాన డిమాండ్.ఆ పైన అనేక యూరోపియన్ దేశాల్లో ఇదే నినాదంతో ప్రదర్శనలు జరిగాయనీ క్రమంగా షికాగోలో జరిగిన కార్మిక ప్రదర్శనలో చనిపోయిన వారికి గుర్తుగా మే 1ని కార్మిక దినోత్సవంగా జరుపుకోవాలన్న ఒప్పందం కూడా కుదిరిందనీ ఆపై ప్రపంచవ్యాప్తంగా మే డే స్వరూపం మారుతూ వచ్చిందన్నారు.ఈ కార్యక్రమంలో సీఈవో మల్లారెడ్డి,డైరెక్టర్ గడ్డం అబ్బయ,పిపిసి సెంటర్ ఇన్చార్జి రాజబాబు,దాసారపు సదానందం ,కందుల అంజి,ఉపాధ్యక్షులు కాశపాక కుమారస్వామి,కార్మికులు కొమురెల్లి,బిరయ్య,పి వెంకటేష్,కె వెంకటేష్,అ , రాజు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సి ఐ టి యు ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ కార్మిక దినోత్సవ వేడుకలు



**జమ్మికుంట, మే 01 (జనం సాక్షి):** ప్రపంచ కార్మిక పోరాటస్ఫూర్తి దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం రోజున జమ్మికుంట రామలింగేశ్వర మిల్లు వద్ద రైస్ మిల్ ఆపరేటర్స్ యూనియన్ ఆధ్వర్యంలో యూనియన్ అధ్యక్షులు బైరం సమ్మయ్య, అలాగేభవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో స్థానిక స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వద్ద యూనియన్ మండల కార్యదర్శి గేరా రాజకుమారి, ట్రాన్స్పోర్ట్ అమలీ యూనియన్ ఆధ్వర్యంలో సిఐటియు మండల కార్యదర్శి జక్కుల రమేష్ యాదవ్ లు వివిధ కూడళ్ళ వద్ద జెండాలు ఆవిష్కరించడం జరిగినది.ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా సిఐటియూ జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ హాజరై మాట్లాడుతూ, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సంగటిత,అసంఘటిత రంగ కార్మికులకు, కనీస వేతనాలు అమలు చేయడంలో, ఉద్యోగ భద్రత కల్పించడంలో పి ఎఫ్ ,ఇ ఎస్ ఐ, పెన్షన్, సౌకర్యాలు కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని ఆరోపించారు.కార్మికుల పక్షపాతి అని చెప్పుకుంటున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు' మే డే' ప్రపంచ కార్మిక దినోత్సవం రోజు కూడా సెలవు దినం ప్రకటించకుండా పెట్టుబడిదారులకు కార్పొరేట్ సంస్థలకు వ్యాపారవేత్తలకు కొమ్ముకాస్తూ ఉద్యోగస్తులతో కార్మికులను బెదిరింపులకు గురిచేసి పనులుచేయించు కుంటున్నారని ఇలాంటి ప్రభుత్వాలు ఎవరి పక్షాన ఉన్నాయో కార్మికులు ఆలోచించి ఈ రానున్న పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి కేంద్ర ప్రభుత్వానికి ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని ఆయన కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆపరేటర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు అడెపు రాజనర్సు, యూనియన్ మండల కార్యదర్శి గడ్డం శోభన్, కన్నం సదానందం, పుల్లూరి రాములు, బండ సురేష్, ఎర్రం రాజు, నవీన్, నిమ్మల రమేష్, కుసుమ రవి, తిరుపతి, తదితర కార్మికులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబు పర్యటనను విజయవంతం చేయండి



### కమాన్ పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు వైనాల రాజు

**కమాన్ పూర్, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలోని గురువారం రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పర్యటించనున్నారని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వైనాల రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి గాండ్ల మోహన్ లు కోరారు. బస్టాండ్ ముందు గల అంబేద్కర్ విగ్రహం వద్ద గురువారం సాయంత్రం 4 గంటలకు నిర్వహించే రాష్ట్ర ఐ. టీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సభకు అత్యధిక సంఖ్యలో కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు, ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. కమాన్ పూర్ మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకంల సమావేశంలో వారు మాట్లాడారు. అంతకు ముందు కమాన్ పూర్ క్రాస్ రోడ్డు నుండి మండల కేంద్రంలోని సభ నిర్వహించే అంబేద్కర్ విగ్రహం వరకు బైక్ ర్యాలీ కార్యక్రమానికి కాంగ్రెస్ నేత, యూత్ ఐకాన్ దుద్దిల్ల శ్రీను బాబు ముఖ్య అతిథిగా హాజరై ఈ బైక్ ర్యాలీ కార్యక్రమంలో పాల్గొంటారని వెల్లడించారు. అనంతరం జరిగే అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగే సభలో మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీ లు హాజరై ప్రజలనుఉద్దేశిస్తూ మాట్లాడుతారని తెలిపారు. బైక్ ర్యాలీ, సభ కు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ శ్రేణులు తరలిరావాలని కోరారు. ఈ విలేకర్ల సమావేశంలో మండల అధికార ప్రతినిధి చొప్పరి శేఖర్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కుక్క రవీందర్, నాయకులు కొంతం శ్రీనివాస్, గడ్డం శ్రీనివాస్, నాయకులు చాట్ల రాయమల్లు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఫలితాలను సాధించిన విజ్ఞాన్ పాఠశాల విద్యార్థులను అభినందించిన పోలీసులు



**ఎల్లారెడ్డిపేట, మే 01, (జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని విజ్ఞాన్ పాఠశాల విద్యార్థులు నలుగురు 10 జిపిఏ సాధించి వంద శాతం మంచి జిపిఏలతో ఉత్తీర్ణులైన విద్యార్థులను బుధవారం సిఐ శ్రీనివాస్ గౌడ్, ఎస్ఐ రమకాంత్‌లు అభినందించారు. సిఐ, ఎస్ఐలు మాట్లాడుతూ విజ్ఞాన్ పాఠశాలలో చదివిన విద్యార్థులు మంగళవారం పదవ తరగతి ఫలితాలలో ఉత్తమ జిపిఏలతో రాణించడం అభినందనీయమన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రమశిక్షణ కలిగి ఉండాలన్నారు. మంచిగా చదువుకుంటేనే జీవితంలో స్థిరపడవచ్చని అన్నారు. కష్టపడి చదువుకొని తల్లితండ్రుల, గురువుల ఆశయాలను సాధించాలని సిఐ శ్రీనివాస్ గౌడ్, ఎస్ఐ రమాకాంత్‌లు విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మహమ్మద్ లతీఫ్, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## చదువులతో పాటు క్రీడలు విద్యార్థులకు ఎంతో అవసరం



**ఎల్లారెడ్డిపేట, మే 01, (జనంసాక్షి) :** చదువులతో పాటు క్రీడలు విద్యార్థులకు ఎంతో అవసరమని విద్యార్థులు క్రీడాల కోసం కొంత సమయాన్ని కేటాయించాలని సిఐ శ్రీనివాస్, ఎస్ఐ రమాకాంత్ అన్నారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని పోలీస్‌శాఖ నిర్వహిస్తున్న ఉచిత క్రీడా శిక్షణ కార్యక్రమాన్ని సిఐ శ్రీనివాస్ గౌడ్, ఎస్ఐ రమాకాంత్‌లు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ ఆదేశాల మేరకు 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఉచిత క్రీడా శిక్షణ శిబిరంలో దరఖాస్తు చేసుకొని వివిధ రకాల క్రీడాల్లో పాల్గొన్నాలని అన్నారు. అలాగే యువత చెడు వ్యసనాలకు అలవాటు పడి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని క్రీడాల వల్ల మానసికంగా, శారీరకంగా అభివృద్ధి చెందుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, పిఈటి ప్రభాకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## సివిల్ విభాగంలో 138వ మేడే జెండా ఆవిష్కరణ



**యైటింక్లయిన్ కాలని మే 01 (జనంసాక్షి) :** సింగరేణి సంస్థ ఆర్జీ-2 ఏరియాలోని సివిల్ బిల్డింగ్ డిపార్టు మెంటులో బుధవారం ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో 138వ మేడే జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్జీ-2 ఉపాధ్యాక్షుడు కొత్త సత్యనారాయణ రెడ్డి హాజరై టెంకాయ్ కొట్టి జెండా ఎగురవేసి మాట్లాడారు. ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో మొట్ట మొదటి సారిగా జెండా గద్దెను స్థాపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐరెడ్డి సంపత్ రెడ్డి, మార్కండేయ, మాల శ్రీధర్, వేముల కుమారస్వామి, బరబత్తుల లక్ష్మణ్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

### హెచ్ఎంఎస్ ఆధ్వర్యంలో

138వ మేడే ను ఆర్ జి టు ఏరియాలో కార్యాలయంలో దావు రమేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ మేడే జెండాను ఎగుర వేసి మాట్లాడారు. అదేవిధంగా ఓసిపి-3, వకీల్‌పల్లి, సిహెచ్‌పి, వర్క్‌షాప్, బేస్ వర్క్‌షాప్ తదితర అన్ని డిపార్ట్మెంట్లలో మైన్స్ మీద జెండా ఎగురవేసి ప్రపంచ కార్మికుల ఐక్యత వర్ధిల్లాలని, చికాగో కార్మిక అమరవీరుల ఆశయాలను సాధించాలని, సమస్య వచ్చినప్పుడు జెండా పక్కన పెట్టి అందరం ఒకటై చికాగో అమరవీరుల స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని యాజమాన్యంతో పోరాడాలని రమేష్ కోరారు. ఈ కార్యక్రమానికి సెంట్రల్ నాయకులు అయాజుద్దీన్, నాయకులు ఆరె మల్లేష్ ఎస్ రాజు, సుమంత్ రెడ్డి , నరసయ్య, పాషా, అక్రముద్దీన్, రమేష్, ఊరడి శ్రీనివాస్, బండి మహేష్, నవీన్, నరేష్, అజీమ్, అశ్వక్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

**ఓసీపీ-1 ప్రాజెక్టులో.**

మేడే సందర్భంగా ఓసిపి-1 లో జెండా ఎగురవేస్తున్న ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ, హెచ్ఎంఎస్ నాయకులు 138వ మేడే జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ వైవి రావు, డీటీ రావు, ఐఎన్‌టీయూసీ నాయకులు గడ్డం తిరుపతి, హెచ్ఎంఎస్ నాయకులు ఎండీ. ఇస్మాయిల్ పాల్గొని జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగులకు సూచించారు.

## భవన నిర్మాణ కార్మికుల ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు




**రామగిరి, (జనంసాక్షి) :** పెద్ద పల్లి జిల్లా రామగిరి మండల భవన నిర్మాణ కార్మికుల కార్యా లయంలో బుధవారం మేడే వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. అనంతరం భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం జిల్లా అధ్యక్షుడు చిలువేరు స్వామి జెండా ఆవిష్కరించారు. స్వామి మాట్లాడుతూ చారిత్రాత్మక పోరాటాలు మరియు సాధించిన విజయాలను స్మరించుకునే ప్రపంచ కార్మికుల పండుగ రోజు అని అన్నారు. కుల మత ప్రాంతీయ భేదాలు లేకుండా ప్రపంచమంతా జరుపుకునే పండుగ మే డే అని అన్నారు. కార్మికుల మరియు శ్రామిక వర్గాల వేడుక ఇది, ఎంతోమంది కార్మికుల పోరాట ఫలితమే ఈ మేడే కార్మికుల జీవితాల్లో వెలుగు నింపిన రోజు అని అన్నారు. భవన నిర్మాణ కార్మికులకు పిఎఫ్ , ఈఎస్ఐ, పెన్షన్, సౌక ర్యాలు కల్పించాలన్నారు. ఒకప్పుడు లేని హక్కుల కోసం పోరాడితే ఇప్పుడు ఉన్న హక్కులు కాపాడుకోవడం కోసం పోరాడవలసి వస్తుందన్నారు. ఇప్పటికైనా పాలక పక్షాలు అధికార యంత్రాంగం కార్మికుల హక్కుల్ని కాపాడి కార్మిక చట్టాలను పటిష్టంగా అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బైరి శంకర్, ఎస్ కే షరీఫ్ ,కొయ్యడ సంపత్ ,కుసుమ సురేష్ ,వెంగలి రాములు ,పెరుమళ్ళ సమ్మయ్య , తన్నీరు విష్ణువర్ధన్, బనుకు సంతోష్, అంజయ్య , తదితర కార్మికులు పాల్గొన్నారు.

# గడ్డం వంశీకృష్ణ కే మున్నూరు కాపు సంఘం మహాసభ మద్దతు

## పెద్దపెల్లి జిల్లా మున్నూరు కాపు సంఘం మహాసభ జిల్లా కన్వీనర్ ఇనుముల సతీష్




**మంథని, (జనంసాక్షి) :** వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ కే మద్దతు అని మున్నూరు కాపు సంఘం మహాసభ జిల్లా కన్వీనర్ ఇనుముల సతీష్, తెలంగాణ మున్నూరు కాపు సంఘం డివిజన్ కోఆర్డినేటర్ ఆకుల కిరణ్ పేర్కొన్నారు. బుధవారం పెద్దపల్లి జిల్లా మంథని పట్టణం ప్రెస్ క్లబ్ లో మున్నూరు కాపు సంఘం మహాసభ నాయకులు పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దపెల్లి పార్లమెంటు నియోజకవర్గం లో ఉన్నటువంటి మున్నూరు కాపుల మద్దతు గడ్డం వంశీకృష్ణకు తెలుపుతున్నట్లు వారు పేర్కొన్నారు. గడ్డం వంశీకృష్ణకు మున్నూరు కాపులకు విడదీయరాని సంబంధం ఉందని వారు తెలిపారు. మున్నూరు కాపుల ఆడబిడ్డ రోషినిని గడ్డం వంశీకృష్ణ వివాహం చేసుకున్నారని, పారిశ్రామికవేత్త యువ నాయకుడు గడ్డం వంశీకృష్ణ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో విజయం సాధిస్తే మున్నూరు కాపులు అభివృద్ధి చెందుతారని వారు విశ్వాసం వ్యక్తం చేశారు. పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గం లో ఉన్నటు వంటి మున్నూరు కాపు సంఘం నాయకులు, మున్నూరు కాపు ప్రజలు వంశీకృష్ణకు మద్దతు పలికి హస్తం గుర్తుకు ఓటేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. మున్నూరు కాపు సంఘం మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేష్ సూచనల మేరకు గడ్డం వంశీకృష్ణకు మద్దతు పలుకుతున్నట్లు వారి పేర్కొన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలో గతంలో గడ్డం వెంకటస్వామి, ఆయన తనయుడు గడ్డం వివేక్ వెంకటస్వామి ఎంపీగా విశేషమైన సేవలు అందించారని, వారి ఆశయాలకు అనుగుణంగా నడుస్తున్నటువంటి గడ్డం వంశీ కృష్ణ వివేక్ ను గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని వారు పిలుపునిచ్చారు. తెలంగాణ ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అండతో గడ్డం వంశీకృష్ణ గెలుపు ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీపతి బానయ్య, మున్నూరు కాపుసంఘంపట్టణ అధ్యక్షులు కొట్టే రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# సబ్ స్టేషన్ లో ఫీడర్ బ్రేకర్ సిటీ బ్లాస్ట్ విద్యుత్ కు అంతరాయం

## యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయించిన ఎస్సీ సుదర్శన్



**మంథని, (జనంసాక్షి ) :** పెద్దపల్లి జిల్లా మంథని సబ్ స్టేషన్ పరిధిలోని 33/11 కె.వి ఎస్ ఎస్ లో కాకర్లపల్లి ఫీడర్ సిటీ బ్లాస్ట్ కావడంతో విద్యుత్ అంతరాయం ఏర్పడింది. ట్రాన్స్ఫార్మర్ లో ఆయిల్ ఫైరింగ్ కావడంతో మంథని టౌన్ తో పాటు కాకర్లపల్లి సూరేపల్లి గంగాపురి గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఈ విషయంలో వెంటనే స్పందించిన పెద్దపల్లి ఎస్సీ బొంకూర్ సుదర్శన్ సబ్ స్టేషన్ సందర్శించి మంథని డి ఈ ఈశ్వర ప్రసాద్, ఏ ఈ చిన్నాల మల్లయ్య లతో పరిస్థితిని సమీక్షించారు. ఉదయం 10 గంటలకు బ్లాస్టి ంగ్ వల్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగగా ఎస్సీ యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయించి 11 గంటలకు సరఫరా ఇవ్వడం జరిగింది. లీడర్ బ్రేకర్ సిటీ బ్లాస్ట్ కావడంతో ఫైర్ స్టేషన్ అధికారి సదానందం తమ సిబ్బందితో హుటాహుటిన సబ్ స్టేషన్ ప్రాంతానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఏఈ మల్లయ్య మాట్లాడుతూ ఎండల తీవ్రత అధికమవడంతో ట్రాన్స్ఫార్మర్లలో ఆయిల్ లీకేజ్ వల్ల ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని తెలిపారు. విషయం తెలిసిన వెంటనే పెద్దపల్లి ఎస్ ఈ సుదర్శన్, డి ఈ ఈశ్వర ప్రసాద్ సంఘటన స్థలానికి చేరుకొని సహాయక చర్యలను పర్యవేక్షించారని ఆయన పేర్కొన్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న విద్యుత్ సిబ్బంది సకాలంలో పనులు పూర్తి చేయడం మూలంగా విద్యుత్ సరఫరా కొనసాగించగలిగామని ఆయన పేర్కొన్నారు.

## దేశ రత్న అవార్డు అందుకున్న త్రీడీ ఆర్టిస్ట్ ఎస్ఎస్ఆర్ కృష్ణ




**మంథని, (జనంసాక్షి ) :** పెద్దపల్లి జిల్లా మంథని పట్టణానికి చెందిన ప్రముఖ అంతర్జాతీయ త్రీడీ ఆర్టిస్ట్ ఎస్ ఎస్ఆర్ కృష్ణ అత్యంత ప్రతిష్టాత్మకమైన దేశరత్న అవార్డు-2024 అందుకున్నారు. ఎస్ఎస్ఆర్కే అకాడమీ ద్వారా త్రీడీ ఆర్ట్ అభివృద్ధికి కృషి చేస్తూ, త్రీడీ ఆర్ట్ పైన దేశంలోనే మొట్టమొదటి పుస్తకం రచించి, అమెరికా లాంటి అగ్రరాజ్యం నుంచి ఆహ్వానం మేరకు అమెరికాలో త్రీడీ ఆర్ట్ చేసి, దేశ గొప్పతనాన్ని విదేశాల్లో సైతం చాటుతున్న కృష్ణ కి భారత్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్, న్యూఢిల్లీ వారు ఈ అవార్డునిచ్చారు. భారతదేశంలో త్రీడీ ఆర్ట్ కి వాణిజ్య పరమైన అంశాలను జోడించే విధంగా వివిధ రకాలైన ప్రయోగాలు చేస్తూ, త్రీడి కళను బ్రతికించి, మరో తరానికి అందించాలనే ప్రయత్నం చేస్తున్న కృష్ణ కృషి అభినందనీయమని మోహిత్ నారాయణ, భారత్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అన్నారు. దేశాభివృద్ధిలో, సమాజ శ్రేయస్సులో మీ సేవలు మరింత అవసరమని, దేశంలోని ఎంతోమందికి మీరు ఆదర్శంగా నిలవాలని మోహిత్ నారాయణ కోరుకున్నారు. దేశంలో త్రీడీ ఆర్ట్ అభివృద్ధి మంథని నుంచే మొదలవుతుందని, తాను చేస్తున్న ఈ మంచి పనికి ఎల్లప్పుడు ఆశీస్సులందిస్తున్న మంథని ప్రజలకు కృష్ణ ధన్యవాదాలు తెలిపారు.

# పుట్ట మధు పై అర్ధ రహిత ఆరోపణలు మానుకోవాలి

## కమాన్ పూర్ ఎంపిపి రాచకొండ లక్ష్మి



**కమాన్ పూర్, (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్రం వచ్చాక కే. సీ. ఆర్ ముఖ్యమంత్రిగా పరిపాలించిన పదేండ్ల కాలం సుభిక్షంగా ఉందని కమాన్ పూర్ ఎంపిపి రాచకొండ లక్ష్మి అన్నారు. కమాన్ పూర్ ప్రెస్ క్లబ్ లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమే మాట్లాడారు. మోసపోరితమైన వాగ్దానాలతో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఐదు నెలల కాలంలో వారి పరిపాలన తీరు ఎలా ఉందో ప్రజలు గమనిస్తున్నారాన్నారు. ఎన్నికల వేళ ఆరు గ్యారెంటీలతో పాటు అనేక హామీలు ఇచ్చిందని వాటిని అమలు చేయకుండా దాటవేసే ధోరణిని అవలంభిస్తుందాన్నారు. మన పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం వాసి.. ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండే ప్రజా నాయకుడు కొప్పుల ఈశ్వర్ కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని ప్రజలను కోరారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన పేదింటి బిడ్డను అయినా తనకు కమాన్ పూర్ మండల పరిషత్ అధ్యక్షురాలుగా బీ. ఆర్. ఎస్ పార్టీ మంథని నియోజకవర్గం ఇంచార్జి, జడ్పి చైర్మన్ పుట్ట మధు అవకాశం కల్పించారన్నారు. పుట్ట మధు ఎంతో మంది బీసి వర్గానికి చెందిన రాజకీయ ఎదుగుదలకు కృషి చేశారన్నారు. అలాంటి నాయకుడిపై అర్ధరహిత ఆరోపణలు చేయడం సరికాదన్నారు. నిన్న ఎంపిటిసి పదవికి రాజీనామా చేసిన సభ్యుడు బీసినైనా తనకు ఎప్పుడు రాజకీయ సహకారం, ప్రోత్సాహం అందివ్వలేదని ఆరోపణలు సరికాదాన్నారు. ఒకరిపై ఆరోపణలు చేసే ముందు తమ నడివడిక పై వ్యవహార శైలిపై కూడ పునరాలోచించుకోవాల్సిన అవసరం ఉందని గుర్తుంచుకోవాలన్నారు.తాను బీసీ సామాజిక వర్గానికి చెందిన బిడ్డను ఎంపిపిగా నాకు అవకాశం కల్పిస్తే ఎన్నడైన ఆ నాయకుడు మాకు సహకరించింది లేదన్నారు. నాకు ఉన్నా ఎంపిపి పదవిని లాగేసుకునేందుకు పలు మార్లు ప్రయత్నాలు చేసిన మాట వాస్తవం కాదా.. అని ప్రశ్నించారు. చివరకు 6 నెలల పదవి కాలం ముందు కూడ నన్ను ఎంపిపి పదవి నుండి తప్పుకోవాలని ఆ నాయకుడు మా ఇంటికి వచ్చి కోరాడని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి నాయకుడు బీసీ ల గురించి, బీసీ అర్హత లేదన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ జడ్పి టిసి మేకల రాజేశ్వరి, కమాన్ పూర్, సిద్దిపల్లె, పెంచికల్ పేట్ మాజీ సర్పంచ్ లు నీలం సరిత, తాటికొండ శంకర్, కొండ వెంకటేష్, ఆకుల గట్టయ్య, ఏ. ఎం. సి వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మీమల్లు, నాయకులు పోలుదాసరి సాయికుమార్, బొల్లపెల్లి శంకర్ గౌడ్, తోట వీరయ్య, సుధాకర్, రాచకొండ రవి, నీలం శ్రీనివాస్, తోట రాజ్ కుమార్, ఎలాబోయిన రామ్మూర్తి, పవన్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకే మాదిగ హక్కుల దండోరా మద్దతు

## పెద్దపల్లి ఎంపీగా కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీనే గెలిపించండి

### ఎం హెచ్ డి రాష్ట్ర అధ్యక్షులు రేగుంట సునీల్ మాదిగ

**కమాన్ పూర్, (జనంసాక్షి) :** కాంగ్రెస్ పార్టీకే మాదిగ హక్కుల దండోరా సంపూర్ణ మద్దతును ప్రకటించడం జరిగిందని, పెద్దపల్లి ఎంపీగా గడ్డం వంశీని అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రేగుంట సునీల్ మాదిగ కోరారు. కమాన్ పూర్ ప్రెస్ క్లబ్ లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాదిగ జాతి అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉన్నదని, ప్రతి నియోజకవర్గంలో మాదిగలకు ప్రత్యేకంగా కమ్యూనిటీ భవన నిర్మాణంతో పాటు మండలాల్లో అవసరమైన చోట భవన నిర్మాణాలు చేయడుతామని, అన్ని విధాల అండగా ఉంటామని కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన హామీ ఇవ్వడం వల్లనే మాదిగ హక్కుల దండోరా కాంగ్రెస్ పార్టీకి, ఆపార్టీ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థియైన గడ్డం వంశీ కి సంపూర్ణ మద్దతు ప్రకటించినట్లు వెల్లడించారు. మాదిగలు కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీ కి ఓట్లు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో ఆ సంఘం ఉపాధ్యక్షులు వడ్లూరి శ్రీనివాస్, జిల్లా కన్వీనర్ కండె కుమార్, నాయకులు తోకల మల్లేష్, కుక్క రవీందర్, సాట్ల రాయమల్లు, మంథని రామస్వామి, కల్వల ప్రకాష్, చిప్పకుర్తి కనకయ్య, చిప్పకుర్తి శంకర్ లు పాల్గొన్నారు.



# కార్మిక వర్గమంతా ఐక్యమవుదాం



## మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించుదాం

### మే-డే ప్రదర్శన సభలో ఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకులు తోకల రమేష్, గుజ్జుల సత్యనారాయణరెడ్డి

**గోదావరిఖని మే 1, (జనంసాక్షి) :**మే-డే దినోత్సవాన్ని పురస్క రించకొని ఐఎఫ్‌టీయూ మాస్ లైన్ ప్రజాపంథా అనుబంధ ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణలు ఘనంగా జరిగాయి. గోదావరిఖని, ఎన్టిపిసి, ఆర్ఎఫ్‌సిఎల్, రామ గుండం, అంతర్గాం, ఎగ్లాస్పూర్, బ్రాహ్మణపల్లి ప్రాంతాల్లో జెండాలను ఎగరవేయడం జరిగింది. ఎన్టిపిసి లో మే డే ప్రదర్శన, సభ జరిగింది.ఎన్టిపిసి కార్యాలయం వద్ద జెండాను ఐఎఫ్టియు. మేడే సభలో ఐఎఫ్‌టీయూ మాస్ లైన్ ప్రజా పంథా, ఐఎఫ్‌టీయూ సంఘాల నేతలు తోకల రమేష్, గుజ్జుల సత్య నారాయణ రెడ్డి, గుమ్మడి వెంకన్న, ఆడేపు శంకర్, మార్త రాములు, గొల్లపల్లి చంద్రయ్య, గూడూరి వైకుంఠం, పెంద్యాల రమేష్, కోడిపుంజుల లక్ష్మి, పెంద్యాల సాయక్క, కోడిపుంజుల మహిపాల్ కట్ట తేజేశ్వర్, కొట్టే తిరుపతి, మార్త రాద, తూల్ల శంకర్, ఇనుగాల రాజేశ్వర్, తీగుట్ల రాములు, కలవల రాయమల్లు, వేముల లక్ష్మణ్, పి.దేవన్న, తీగుట్ల కనకయ్య, కొయ్యడ శంకర్, నరేష్, మార్త రాద, నానితో పాటు 200 మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

# సింగరేణి బొగ్గు గనులపై ఎగిరిన ఎర్రజెండా

## సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి



**గోదావరిఖని మే 1, (జనంసాక్షి) :** సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) పిట్ కమిటీల ఆధ్వర్యంలో సీఎస్పీ-1,జీడీకే.1,3, జీడీకే .2, 2ఏ, ఓసీపీ-5, ఏరియా వర్క్‌షాపు, జీడీకే.11వ గనిలో, రమేష్ నగర్, గోదావరిఖని చౌరస్తా శ్రామిక భవన్ ఆఫీసులలో ఆరేపల్లి రాజమౌళి అధ్యక్షతన 138 మే-డే ఎర్రజెండాల ఆవిష్కరణలతో రెపరెపలాడింది.ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి మాట్లాడుతూ ఎనిమిది గంటల పని దినం కోసం పెట్టుబడి పెట్టుబడిదారీ దేశమైన పెట్టబడుదారులకు అమ్మే చర్యలు చేస్తున్నారన్నారు.అంబేద్కర్ కల్పించిన ఓటు హక్కుతో మోడీ బిజెపి ప్రభుత్వాన్ని మే 13న జరిగే పార్లమెంటు ఎన్నికలలో చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు ఆరేపల్లి రాజమౌళి, మెండె శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఆసరి మహేష్, ఎస్కే గౌస్, సిహెచ్ వేణుగోపాల్ రెడ్డి, తోట నరహరిరావు, సానం రవి, దాసరి సురేష్, ఏ.శంకరన్న, వంగల శివరాంరెడ్డి, పి.శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, నంది నారాయణ, గోళం సాయికృష్ణ, సాగర్, బూర్గుల రాములు, శశి, శివరామకృష్ణారెడ్డి, సిహెచ్ యాదగిరి, బాదే రవి, తదితరులు పాల్గొన్నారు.

# 50 మంది టీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి

## ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ పార్టీలోకి ఆహ్వానం



**గోదావరిఖని మే 1, (జనంసాక్షి) :** స్థానిక దుర్గానగర్ ఎమ్మెల్యే నివాసంలో రాజ్‌ఠాకూర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, 14 డివిజన్ ప్రెసిడెంట్ కొక్కెరల శ్రీనివాస్, బొల్లపల్లి రాయమల్లుగౌడ్, కొత్తపల్లి సతీష్ ఆధ్వర్యంలో జపెల్లి వేణుగోపాల్‌రావ్, సదానందం, శ్రీనివాస్, కిరణ్, నరేష్, సతీష్, కుమార్, రాజయ్య, మల్లేష్, ఐలయ్య, రాముతో పాటు 50మంది కాంగ్రెస్ పార్టీలో చేరిక, రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే 6 గ్యారడిలలో 5 పథకాలు అమలు చేయడం జరిగింది, పెద్దపల్లి పార్లమెంటు ఎన్నికలు మే 13న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కాక వెంకటస్వామి మనుమడు గడ్డం వంశీకృష్ణను ప్రతి కార్యకర్త పనిచేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.పార్లమెంట్ ఎన్నికల తర్వాత మరిన్ని సంక్షేమ పథకాలు అమల్లోకి వస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు మహిళా సాధికారతపై అవగాహన

## ఎండాకాలం దృష్ట్యా ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు పంపిణీ




**పెద్దపల్లి,మే 01(జనంసాక్షి) :** పెద్దపల్లి మండలం రాఘవాపూర్ గ్రామంలో బుధవారం ఉపాధి హామీ కూలీలతో మహిళా సాధికారిత, గ్రామాభివృద్ధి కొరకై ప్రతి ఒక్కరూ తోడ్పడాలని మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ దయా అరుణ, స్పెషలిస్ట్ ఇన్ ఫైనాన్స్ లిటరసి ఎస్.సంధ్య అన్నారు.మహిళా సాధికారత కేంద్రం కో-ఆర్డినేటర్ దయా అరుణ, స్పెషలిస్ట్ ఇన్ ఫైనాన్స్ లిటరసి ఎస్.సంధ్య మాట్లాడుతూ,లి మహిళలు వ్యక్తిగత పరిశుభ్రత, సైబర్ నేరాల పైన అవగాహన కలిగి ఉండాలని, అలాగే బాలికల చదువు ప్రాముఖ్యత, బాల్య వివాహాల నిషేధం గురించి వివరిస్తూ,పని ప్రదేశాలల్లో మహిళలపై హింస, దాడులు జరిగినప్పుడు సంప్రదించవలసిన హెల్ప్ లైన్, టోల్ ఫ్రీ నెంబర్స్, సఖీ కేంద్రం సేవలు, అంగన్వాడి సేవలు, చైల్డ్, వయోవృద్ధులు, వికలాంగుల సంరక్షణ అంశాలపై అవగాహన కల్పించారు.అదేవిధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల లబ్ధి, బీమా పథకాలపైన అవగాహన కల్పిస్తూ వాటిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.అనంతరం ఎండాకాలం దృష్ట్యా ఎండ దెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివ రిస్తూ, ఉపాధి హామీ కూలీలకు ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ సి.హెచ్.శ్రీదర్, ఫీల్డ్ అసిస్టెంట్ సంపత్, అంగన్వాడీ టీచర్, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ మైనారిటీ గురుకుల కళాశాల పాఠశాల

## విద్యార్థులు రాష్ట్ర స్థాయి హవా



**తిమ్మాపూర్, మే 1, (జనంసాక్షి) :** ఇంటర్మీడియట్, పదవ తరగతి ఫలితాల్లో తిమ్మాపూర్‌లో గల తెలంగాణ మైనారిటీ గురుకుల కళాశాల, పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి హవా కొనసాగించారు.ఇంటర్మీడియట్ సిఈసి గ్రూపులో జి.రిత్విక్ కారుణ్య 963 /1000 జి.భరత్ 894 /1000 ఆలాగే ప్రథమ సంవత్సరంలో ఎం.డీ సమీర్ 471 /500 ఎ.అజయ్ 463 /500 పి.రవితేజ 453 /500 ఎం గౌతమ్ సాయి 452 / 500 మరియు హెచ్ఈసి గ్రూపులో డి.రాంచరణ్ 477 /500 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. పదవ తరగతిలో కూడా విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ పిడిశెట్టి సంపత్ విద్యార్థులను, అధ్యాపకు లను, ఉపాధ్యాయులకు అభినందించారు.

# ఉపాధి హామీ కూలీలకు ఓటు హక్కు వినియోగంపై

## అవగాహన జెండర్ స్పెషలిస్ట్ స్వప్న

**సుల్తానాబాద్,మే 01(జనంసాక్షి) :** సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి గ్రామంలో బుధవారం ఉపాది హామీ కూలీలకు మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ స్వప్న మహిళా హక్కులు, చట్టాలు, ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ స్వప్న మాట్లాడుతూ,లి బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా మహిళా సంరక్షణ, అత్యవసర సమయాలలో సంప్రదించవలసిన హెల్ప్ లైన్ నెంబర్స్, సఖీ కేంద్రం సేవలు, లింగ వివక్షత, పి.సి పి.ఎన్.డి.టి చట్టం, బాల్య వివాహ నిషేధ చట్టం, పిల్లల సంరక్షణ కొరకు ఏర్పాటు చేసిన పోక్సో చట్టాలపైఅవగాహన కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వాల ప్రమాద బీమా పథకాల గురించి వివరించారు. అనంతరం కులీలతో ఓటర్ ప్రతిజ్ఞ చేయించారు కార్యదర్శి శంకర్, ఫీల్డ్ అసిస్టెంట్ కూలీలు, తదితరులు పాల్గొన్నారు.

## టెన్ బై టెన్ జిపిఏ సాధించిన కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థి

**రామగిరి, (జనంసాక్షి) :** పదవ తరగతి వార్షిక పరీక్షల ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరచి 10/10 జిపిఏ సాధించి ఉమ్మడి కమాన్ పూర్ మండలంలో మొట్ట మొదటి స్థానం సంపాదించిన రామగిరి మండలం కలవచర్లలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థి కొలిపాక కృష్ణ మనోహర్ ను, అక్షర 9.8, రాజ్ కుమార్ 9.7, కార్తీక్ 9.7, అమూల్య 9.5, అక్షయ 9.5, సుమిత్ 9.2, విఘ్నేష్ 9.2, యశ్వంత్ 9.2, శ్రీ నిధి 9.2, శ్రీజ 9.2, అను శ్రీ 9.2, ఆశ్రిత 9.2, ఆకాష్ 9.0, శిరీష 9.0, ఆశ్రిత 9.0, నంద కిషోర్ 9.0 లను పాఠశాల కరస్పాండెంట్ చందుపట్ల. తిరుపతి రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు బర్ల. శ్రీనివాస్, డైరెక్టర్స్ శ్రీధర్ బాబు, అనిల్ కుమార్ రెడ్డి, రంజిత్ రెడ్డి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు అభినందించారు.




# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపుకి ప్రతీ ఒక్కరు కృషి చేయాలి

## ఎంహెచ్‌డి రాష్ట్ర అధ్యక్షుడు సునిల్




**పెద్దపల్లి,మే 01(జనంసాక్షి) :** పెద్దపల్లి పార్లెమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీ గెలుపుకి ప్రతీ ఒక్కరు కృషి చేయాలని మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షుడు రేగుంట సునిల్ మాదిగా పిలుపునిచ్చారు.ఈ మేరకు జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సునిల్ మాట్లాడుతూ, వందరోజుల్లో వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చిన బిజెపి పార్టీ, హామీని విస్మరించిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ వర్గీకరణ విషయంలో స్పష్టమైన హామీ ఇచ్చినందున ఆ పార్టీకి మద్దతు తెలుపుతున్నట్లు ప్రకటించారు. మరోసారి అధికారంలోని వస్తే రాజ్యాంగం మారుస్తామని, రిజర్వేషన్లు ఎత్తివేస్తామని బిజెపి నేతలు ప్రకటించడం పట్ల నిరసన వ్యక్తం చేశారు. పెద్దపల్లి నియోజకవర్గంలో మాదిగ ఓట్లు కీలకంగా మారాయని, మాదిగలు ఏకతాటిపై నిలిచి వంశీకి ఓట్లు వేయాలని కోరారు. ఒక విజన్ కలిగిన నేతగా వంశీ నియోజకవర్గ అభివృద్ధి చేస్తాడని, యువతకు ఉపాధి కల్పన, లెదర్ పార్కు ఏర్పాటు కొరకు శక్తివంచన లేకుండా కష్టపడుతున్నాడని వివరించారు. నియోజకవర్గంలోని అన్ని కేంద్రాల్లో మాదిగ భవనాల నిర్మాణం చేయించడానికి వివేక్ వెంకటస్వామి హామీ ఇచ్చినట్లు సునిల్ పేర్కొన్నరు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు వడ్లూరి శ్రీనివాస్, నాయకులు చిలుక రాజెసహం, కండె కుమారస్వామి, పోతర్ల కొమురయ్య, గంగారపు శంకర్, ఆసంపల్లి కనుకయ్య, ఆసంపల్లి తిరుపతి, దాసరి ఓదెలు, తాండ్ర శంకర్, క్యాదాసి లచ్చయ్య, పొన్నాల వంశీ, శంకరయ్య, దాసరి సంపత్, రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.